# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 27, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## అపరశబరిమలైలో.. మండలపూజ మహోత్సవాలు పరిసమాప్తం..

**అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం..**

**కన్నుల పండుగగా పడిపూజ..**

2 లో..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణ ప్రాంతంలో



# సింగరేణిలో.. దొంగలు..!

**చోరీకి గురవుతున్న విలువైన బొగ్గు, మెషినరీ, స్క్రాప్**

**నిల్వ చేసిన స్క్రాప్ ను కూడా ఎత్తుకెళ్తున్నరు**

**సెక్యూరిటీ, కాపలా సిబ్బంది ఉన్నా ఆగని దొంగతనాలు**

**ఉద్యోగుల సహకారంతోనే చోరీలు జరుగుతున్నట్లు అనుమానాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త : సింగరేణి.. ఒకప్పుడు క్రమశిక్షణకు, ఉత్పత్తికి, భద్రతకు మాదిరిగా చెప్పుకునే సంస్థ. నేడు మాత్రం అదే సింగరేణి పేరు వినగానే బొగ్గు దొంగతనాలు, మెషినరీ మాయం, స్క్రాప్ గల్లంతు అనే మాటలు వినిపిస్తున్నాయి. వేల కోట్ల ఆస్తులు ఉన్న సంస్థలో ఇంత బహిరంగంగా దొంగతనాలు జరుగుతున్నా వాటిని అడ్డుకునే వ్యవస్థ ఎందుకు చేతులెత్తేస్తోందన్న ప్రశ్న ఇప్పుడు కార్మిక వర్గాల్లోనే కాదు.. సామాన్య ప్రజల్లోనూ కలవరపెడుతోంది. భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, స్టోర్ యార్డులు, స్క్రాప్ డిపోలు.. ఎక్కడ చూసినా ఏదో ఒక రూపంలో చోరీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విలువైన బొగ్గు ట్రక్కుల ద్వారా అక్రమంగా బయటకు తరలిపోతున్న సంఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి.

ఉత్పత్తి సమయంలో లోడింగ్ పాయింట్ల వద్ద తక్కువ బరువు చూపించడం, రాత్రి వేళల్లో అదనపు లోడ్లు తరలించడం, పాత గుట్టల పేరుతో బొగ్గును మాయం చేయడం వంటి పద్ధతులు సర్వసాధారణంగా మారినట్టు కార్మికులే చెబుతున్నారు. ఒక్కో ట్రక్కు వెనుక వేల రూపాయల దందా నడుస్తుంటే.. రోజుకు పది, ఇరవై ట్రక్కులు మాయం అయితే సంస్థకు జరిగే నష్టం ఎంత అన్నది లెక్కకు అందని విషయమే. బొగ్గుతో పాటు మెషినరీ దొంగతనాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. భారీ యంత్రాలకు సంబంధించిన స్పేర్ పార్ట్స్, ఖరీదైన కేబుల్స్, కాపర్ వైర్లు, ఐరన్ షీట్లు, డీజిల్ మోటార్లు ఇలా విలువైన సామగ్రి మెల్లగా అదృశ్యమవుతోంది. గనుల్లో పనిచేసే కార్మికులు రోజూ చూస్తున్న యంత్రం.. ఒక్కసారిగా కనిపించకుండా పోతే "పనికిరాదని తీసేశారు" అనే సమాధానం మాత్రమే వినిపిస్తోంది. కానీ ఆ పనికిరాని యంత్రాలు బయట స్క్రాప్ మార్కెట్లలో కనిపిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తుండటం మరింత అనుమానాలకు తావిస్తోంది. అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే.. పనికిరాదని నిల్వ చేసిన స్క్రాప్ కూడా సురక్షితంగా లేదు. స్టోర్ యార్డుల్లో, డిపోలలో సంవత్సరాలుగా పేరుకుపోయిన స్క్రాప్ ఒక్కొక్కటిగా మాయమవుతోంది. ఇనుము ముక్కలు, పాత రైళ్లు, కన్వేయర్ బెల్టులు, పాత యంత్రాల భాగాలు ట్రక్కులలో ఎత్తుకెళ్లిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

2 లో..




# కార్యదర్శి.. కష్టాలు!

**రెండేళ్లుగా అందని బిల్లులు**

**గ్రామాభివృద్ధి కోసం తెచ్చిన అప్పులు**

**వడ్డీలకే సరిపోతున్న జీతం**

**"భాష"తో బాధలు**

**మూకుమ్మడి బదిలీలకు తీవ్ర ప్రయత్నాలు**

2 లో..

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: రెండేళ్లుగా గ్రామపంచాయతీ కార్యదర్శులను కష్టాలు వెంటాడుతున్నాయి. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నిత్యం పాటుపడే కార్యదర్శులకు ప్రభుత్వం నుంచి వచ్చే బిల్లులు అందక అవస్థలు పడుతున్నారు. పాలకవర్గం పదవీకాలం ముగిసినప్పటి నుండి గ్రామాల అభివృద్ధిని భుజాన వేసుకొని రెండేళ్ల పాటు ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ వారు కష్టాల పాలయ్యారు. గత ఏడాది దసరా బతుకమ్మ పండుగ తో పాటు ఈ ఏడాది సైతం ఈ పండుగల కోసం అప్పులు చేసి నిధులు వెచ్చించి పండుగలను అంబరాన్ని



2 లో..

## వట్టిమల్ల గొల్లపల్లి అటవీ ప్రాంతంలో

# చిరుత కలకలం

**ఒంటరిగా వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక**

**చిరుత సంచారం వాస్తవమే: అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు కోరారు**

ప్రభాతవార్త కొనరావుపేట

కోనరావుపేట మండలంలో గొల్లపల్లి (వట్టిమల్ల)పరిసరాల అటవీ ప్రాంతనికి దగ్గరలోనీ గ్రామ శివారులో గురువారం రాత్రి స్థానిక గొర్ల కాపరులకు ఒక్కసారిగా చిరుతపులి కనిపించడంతో భయంతో పరిగెత్తి గ్రామస్థులకు తెలుపగా గ్రామంలో చిరుతపులి సంచరిస్తుంది అనే విషయం హాట్ టాపిక్‌గా మారింది. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు శుక్రవారం

## సింగరేణిలో దొంగలు..!

(మొదటి పేజీ తరువాయి..)

ఇవన్నీ బయటివాళ్లు ఒంటరిగా చేయడం అసాధ్యం అన్నది సింగరేణి పరిధిలో పనిచేసే ప్రతి ఒక్కరికీ తెలిసిన నిజం.సింగరేణిలో ప్రత్యేక భద్రతా విభాగం ఉంది. గేట్ల వద్ద కాపలా సిబ్బంది ఉంటారు. పాస్‌లు, అనుమతులు లేకుండా లోపలికి వెళ్లడం సాధ్యం కాదు. చాలా ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలున్నాయి. అయినా సరే.. ట్రక్కులు ఎలా బయటకు వెళ్తున్నాయి? స్క్రాప్ ఎలా గల్లంతవుతోంది? మెషినరీ ఎలా మాయం అవుతోంది? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేవు.భద్రతా వ్యవస్థ కళ్లముందే దొంగతనాలు జరుగుతున్నాయంటే..

అది నిరక్ష్యమ్లా? లేక ఉద్దేశపూర్వక మౌనమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ దొంగతనాల వెనుక ఉద్యోగుల సహకారం లేకపోతే సాధ్యం కాదన్న అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. లోడింగ్ పాయింట్ల నుంచి గేట్ల వరకు, వె బ్రిడ్జల నుంచి స్టోర్ల వరకు ప్రతి దశలో ఎవరో ఒకరు సహకరిస్తే తప్ప ఇంత వ్యవస్థీకృతంగా దొంగతనాలు జరగవు. చిన్న సిబ్బందిని మాత్రమే నిందిస్తూ అసలు కీలక పాత్రధారులను వదిలేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అప్పుడప్పుడు ఏదో ఒక కేసు నమోదు చేసినట్టు చూపించి, ఆ తర్వాత ఆ విషయం మరిచిపోవడం సర్వసాధారణమైపోయిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈ పరిస్థితి వల్ల నిజాయితీగా పనిచేసే కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి భూగర్భ గనుల్లో పనిచేసి బొగ్గు తీయగా, కొందరు మాత్రం సులభంగా దోచుకుంటున్నారని వారు వాపోతున్నారు. సంస్థకు నష్టం జరిగితే చివరికి బాధ్యత మొత్తం కార్మికుల మీదే పడుతుందని, దొంగతనాలపై చర్యలు లేకపోవడం వల్ల సింగరేణి ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ. ప్రజాధనంతో నడుస్తున్న సంస్థలో ఇలాంటి అక్రమాలు జరగడం అంటే ప్రజల సంపదనే దోచుకున్నట్టే. అయినా యాజమాన్యం నుంచి కఠిన స్పందన కనిపించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. స్వతంత్ర విచారణలు, సమగ్ర ఆడిట్లు, సీసీటీవీ ఫుటేజీల సమీక్ష, వెయ్‌బ్రిడ్జల తనిఖీలు వంటి చర్యలు తీసుకోకుండా సమస్యను దాచిపెట్టే ప్రయత్నమే జరుగుతోందన్న అభిప్రాయం బలపడుతోంది.

ఈ దొంగతనాలు ఇలాగే కొనసాగితే సింగరేణి ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్న పరిస్థితుల్లో, అక్రమాల వల్ల జరిగే నష్టం సంస్థను మరింత వెనక్కి నెట్టే ప్రమాదం ఉంది. సింగరేణి పేరు వినగానే శ్రమ, నిజాయితీ, క్రమశిక్షణ గుర్తుకు రావాలి గానీ.. దొంగతనాలు, అక్రమాలు కాదు అనే అభిప్రాయం కార్మికుల్లో బలంగా ఉంది.ఇప్పటికైనా యాజమాన్యం కళ్లుతెరచి, దొంగతనాల వెనుక ఉన్న అసలు పాత్రధారులపై చర్యలు తీసుకుంటుందా? లేక ఇది కూడా మరెన్నో ఫైళ్లలాగే మూలన పడిపోతుందా? అన్న ప్రశ్నలు మిగులుతున్నాయి. సింగరేణిలో జరుగుతున్న ఈ దోపిడీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, రేపటికి పరిస్థితి మరింత చేజారే ప్రమాదం ఉందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

## కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి అటవీ ప్రాంతంలో చిరుత కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

తెల్లవారుజామున గొల్లపల్లి (వట్టిమల్ల )గ్రామ శివారులో పరిశీలించగా చిరుత పులి అడుగు జాడలను గుర్తించామని సెక్షన్ ఆఫీసర్ అన్వర్ తెలిపారు.కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ.. గత కొంత కాలంగా చిరుత ఈ అటవీ ప్రాంతంలో సంచరిస్తుంది వాస్తవమేనని కానీ ఇప్పటి వరకు ఎవరికి హాని కలిగించలేదని, అలా అని గ్రామస్తులు కూడా ఒంటరిగా అటవీ ప్రాంతానికి వెళ్లకూడదు అని తెలిపారు. వన్య ప్రాణుల వలన జీవరాశులకు గాని, పంటలకు గానీ నష్టం వాటిల్లితే మాకు సమాచారం అందించేస్తే మేం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందేలా చేస్తామని తెలిపారు.

## కార్యదర్శుల కష్టాలు.!

(మొదటి పేజీ తరువాయి..)

అంటే విధంగా నిర్వహించారు. కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఒక్క పైసా బిల్లు విడుదల కాకపోవడంతో అప్పులు చేసిన దగ్గర ఇబ్బందులు ఎక్కువ తలెత్తడంతో వచ్చిన తీర్థంతో వడ్డీలు చెల్లిస్తున్నారు. మండలంలోని 28 గ్రామపంచాయతీలో ఇదే తంతు జరుగుతుండగా ఇటీవల జరిగిన సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల నిర్వహణ కోసం పూర్తిస్థాయిలో కష్టపడి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా పాటుపడ్డారు. ఒక్కో కార్యదర్శి సుమారుగా రూ. 30 వేల నుండి రూ 40 వేల వరకు ఎన్నికల ఖర్చు చేయగా, పాలకవర్గం కొలువు దీరినప్పటికీ ఎన్నికల ఖర్చుల బిల్లులు ఉన్నతాధికారులు చెల్లించకపోవడంతో కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణకు ముందే మండల అభివృద్ధి అధికారి ఖాతాలో ఎన్నికల ఖర్చుల బిల్లుల నిధులను జమ చేశారు. అయినప్పటికీ కార్యదర్శులు బిల్ టు బిల్ మండల అభివృద్ధి అధికారులకు అందజేసినప్పటికీ బిల్లులు మంజూరు చేయకపోవడంతో అవస్థలు పడుతున్నారు. జిల్లాలో 13 మండలాలు ఉండగా అన్ని మండలాలలో మూడు విడుదలగా ఎన్నికల నిర్వహణ జరిగింది. అయితే కార్యదర్శులు వెచ్చించిన ఖర్చుల బిల్లులు మంజూరు చేసేందుకు జిల్లాలోని ఎంపీడీవోలు రహస్యంగా సమావేశమై బిల్లుల మంజూరు విషయమై తీవ్రంగా చర్చించినట్లు సమాచారం. జిల్లాలో అందరం ఒకే తీరుగా కార్యదర్శులకు బిల్లులు చెల్లించాలని ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఎన్నికల ఖర్చుల బిల్లులు ఇప్పటికే మండల అభివృద్ధి అధికారులు విత్ డ్రా చేసినట్లు తెలిసింది.వాటికి ఎలాంటి ఆడిట్ లేకపోవడంతో బిల్లులు చెల్లించడంలో తచ్చారం చేస్తున్నారని తెలుస్తుంది.దీనికి తోడు మండల అభివృద్ధిగా అధికారిగా గ్రూప్ వన్ కేడర్ చెందిన అధికారి బాధ్యులు చేపట్టినప్పటి నుండి భాష బాధలు కార్యదర్శులు పాటు పరిషత్ అధికారులు సిబ్బంది, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కార్యదర్శులు తమ కష్టాల కోసం ఎంపీడీవో వద్దకు వెళ్తే భాష రాక, భాష తెలిసిన మరొకరిని వెంట తీసుకుపోయే పరిస్థితి దాపురించింది. హిందీ భాష తెలియకపోవడంతో కార్యదర్శులతోపాటు మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా బిల్లులు రాక అభివృద్ధి అధికారి మాట్లాడే భాష తెలియక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులు మూకుమ్మడిగా బదిలీపై మరోచోట కు వెళ్లేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఓ కాంగ్రెస్ నేత దగ్గరకు వెళ్లి తమ గోడును వెళ్లబుచ్చుకున్నట్లు సమాచారం. అవసరమైతే డిప్యూటేషన్ పై ఇతర మండలాలకు పంపించాలని ఆ నేత వద్ద కార్యదర్శులు మొరపెట్టుకున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు రావాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేసి తమను ఆదుకోవాలని కార్యదర్శులు వేడుకుంటున్నారు.

## పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

### పోలీస్ సిబ్బందిని అభినందించిన డీఎస్పీ

### వార్షిక తనిఖీల్లో పాల్గొన్న సీఐ శ్రీలక్ష్మి

**అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 26,ప్రభాతవార్త**

అన్నపురెడ్డిపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ ఉన్నతాధికారి కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం సందర్శించారు.తనిఖీలో డిఎస్పి వెంట జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 2025 సంవత్సరంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో జరిగిన నేరాలు.వివరాలతో కూడిన రికార్డులను డిఎస్పి తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.రాబోయే నూతన సంవత్సరం.సంక్రాంతి పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన శాంతి భద్రతలుపై వివరణాత్మక సూచనలు ఇచ్చారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లుకు ఇబ్బందులు తలెత్తకుండా...పోలీస్ సిబ్బంది విధి నిర్వహణ నిర్వర్తించి.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు విజయసింహారెడ్డి,రవి,ఏఎస్సై ప్రసాద్,పోలీస్ సిబ్బంది దమోదార్,జాన్ పాషా,సురేష్,కృష్ణారావు పలువురు ఉన్నారు.

## అపరశబరిమలైలో.. మండలపూజ మహోత్సవాలు పరిసమాప్తం..

(మొదటి పేజీ తరువాయి..)

అపరశబరిమలైగా వెలుగొందుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ యేడు నవంబర్ 16న ప్రారంభమైన శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవాలు డిసెంబర్ 26 శుక్రవారంతో పరిసమాప్తం అయ్యాయి. గత 27 సంవత్సరాలుగా జిల్లాలోనే మండలపూజలు.. మకరజ్యోతి పూజలు, విషుమహోత్సవాలు, ఓనం పర్వదిన ఉత్సవాలతో పాటు సంవత్సరం పొడవున బుధ, శనివారాలు మహాగణపతిహోమాలు, స్వామివారి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం పర్వదినాలన ఆలయంలో అంగరంగ వైభవంగా అత్యంత పవిత్రంగా జరుగుతుంటాయి. మండలపూజ ముగింపు ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో ఉదయం 5గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు ప్రత్యేక ఉత్సవాలు ఆలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ గోడవర్తి శ్రీనివాస్‌శర్మ,

ప్రేమ్‌శర్మల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం లక్ష్మి గణపతి రుద్ర హమం, శాస్త హోమం, నవగ్రహహోమాలు నిర్వహించి, పుర్ణాహుతి కార్యక్రమాన్ని మహాఘనంగా నిర్వహించారు. సహస్ర కలశపూజ, సహస్ర కలాభిషేకాలు దేదివ్యమానంగా నిర్వహించారు. అనంతరం ధ్వజ అవరోహన కార్యక్రమం ఆయిలయ



కమిట చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి ఆలయ అర్చకులు గోడవర్తి శ్రీనివాస్‌శర్మ, వేద మంత్రోశ్చరణల మధ్య అవరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అష్ట దిక్కులకు బహిహారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలశాభిషేకాలు నిర్వహించిన 108 కలశాలను 18సార్లు మాలలు ధరించిన గురుస్వాములు శిరస్సుపై పెట్టుకుని సన్నిదానికి తీసుకెళ్లి బ్రహ్మణుల చేత ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సర్వంగా సుందరంగా అయ్యప్ప స్వామి మూల విరాట్‌ను సప్తవర్ణ పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించి కొత్త కరెన్సీ నోట్లతో మాలలుగా అల్లి.. స్వామివారికి అలంకరింపజేసారు. అనంతరం స్వామివారి ఆలయ ప్రాంగణంలో అశేశంగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు,

మహిళలు, పిల్లలు హజరుకాగా, ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులు హజరైయ్యారు. ఆలయ



ప్రాంగణంలో 41రోజుల పాటు మహాగణపతిహోమాన్ని ఐదు వందల మందికిపైగా భక్తులు నిత్యగణపతి హోమాన్ని నిర్వహించడం పట్ల సర్వత్ర హర్షధ్వనాలు వ్యక్తం అవుతున్నాయి. స్వామి వారికి వజ్రాభరణాలు, మంగళవాయిద్యాల మధ్య తీసుకువచ్చి అలంకరించిన అనంతరం భక్తులకు దర్శనమివ్వడంతో స్వామి శరణం అయ్యప్ప అన్న నామస్మరణంతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగిపోయింది. తీర్థప్రసాదాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం జనవరి 1వ తేది వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మామిడాల మనోహర్‌గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, సామాల ప్రతాప రెడ్డి గురుస్వామి, అడువాల శ్రీధర్ గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, జంగిల్ సుధాకర్ గురుస్వామి, జగదీశ్వర్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, మురళి గురుస్వామి, వెంకట్‌రెడ్డి గురుస్వామిలతో పాటు వందలాది మంది అయ్యప్ప స్వాములు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో హజరైయ్యారు.

మండల పూజ మహోత్సవంలో అలంరించిన అయ్యప్ప స్వామి పడిపూజ..

జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గత 7 సంవత్సరాలుగా నవంబర్ 16న మండల పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతూ, డిసెంబర్ 26వ తేదిన అనావాయితీగా ముగస్తున్నాయి. చివరి రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణానికిచెందిన మీనాక్షి ఇండస్ట్రీస్ యజమాని మామిడాల రాజేష్ ఆధ్వర్యంలో మహాపడిపూజ కార్యక్రమం కన్నుల పండగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగాణాన్ని విద్యుత్ దీపాలతో, సప్తవర్ణాల పుష్పాలతో అరటి, కొబ్బరి మొక్కల అలంకరణతో ఆలయ ప్రాంగణం చేపర్లును ఎంతగానో ఆకట్టుకుంంది. ఆలయ ప్రధాన పూజారి గోడవర్తి శ్రీనివాస్‌శర్మ శర్మ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం దేదివ్యమానంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మండల పూజ చివరిరోజు కావడంతో పట్టణానికి చెందిన ప్రముఖులు, ప్రముఖ వ్యాపారులు, మాలలు ధరించిన అయప్ప స్వాములు, మహిళలు, పిల్లలతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎక్కడ చూసిన అయ్యప్ప నామస్మరణతో మండల పూజ మహోత్సవాలు మారుమ్రోగిపోయాయి. అయ్యప్ప గురుస్వామి సదాచారి భజనమండలి పాఠలతో మండల కాలంపాటు అయ్యప్ప భజనపాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:




కేంద్ర మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని రైతు సంఘం జిల్లా నాయకులు వై.యాకయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జెండాలతో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ంద్రం అనుసరిస్తున్న విధానాలతో దేశ ఆర్థిక సార్వభౌమత్వం, అభివృద్ధి దెబ్బతింటాయని, ఈ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ విధానాలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్థాయిలో కార్మికులను, రైతులను, వ్యవసాయ కూలీలను, ప్రజానీకాన్ని చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్, రైతు సంఘం నాయకులు దుర్గయ్య, సిఐటియు నాయకులు వేల్పుల కుమారస్వామి, ఎన్.బిక్షపతి, మెండె శ్రీనివాస్, డి.కొమరయ్య, జి.జ్యోతి, సిపెల్లి రవీందర్, ఎండి.కాజా, ఎస్.వెంకట స్వామి, ఎన్.నరసయ్య, ఎండి.యాకుబ్, గట్టయ్య, రాజమోళి, రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రమేష్ తదితరులున్నారు.

## అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఆరోపణలు

**తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు**

**బ్లాక్ కాంగ్రెస్ మంథని అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**

రామగిరి, ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని అభివృద్ధిని జీర్ణించుకోలేకనే మంత్రి శ్రీధర్‌బాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంథని నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శుక్రవారం సెంటనరీ కాలనీ ఐఎన్‌టియుసి (శ్రీపాద) భవనంలో మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కాటం సత్యంతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంథని నియోగ వర్గంలో వందల కోట్ల అభివృద్ధి జరుగుతోందని, ఉనికిని చాటుకోవడానికి మాత్రమే పుట్ట మధు ఆరోపణలు చేస్తున్నారని, మాటల స్థాయి చూసే ప్రజలు ఇప్పటికే ఓటుతో తీర్పు ఇచ్చారని, నియోజకవర్గం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ బాటలో ముందుకు సాగుతుంటే, మాజీ శాసనసభ్యుడు పుట్ట మధు తమ నాయకులు శ్రీధర్ బాబు, శీను బాబుపై అనుచితంగా మాట్లాడడం అత్యంత హేమమైన చర్య అని, ఆయన ఉపయోగించిన భాష, మాట్లాడే తీరు వల్ల ప్రజలు ఇప్పటికే ఓటు రూపంలో తిరస్కరించడం జరిగిందని అన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, ఇలానే మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజకీయంగా విమర్శ చేయాలంటే, విమర్శించే పద్ధతిలో చేయాలి తప్ప ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరికాదని వారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీలు తోట చంద్రయ్య, ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కొరకొప్పుల నీరజ తులసిరామ్ గౌడ్, తీగల సమ్మయ్య, సర్పంచులు, ఇల్లందుల సంజీవ్, వీరగోని రమాదేవి శ్రీనివాస్, చిందం మహేష్, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ,రొడ్డ మోనిక కుమార్, తాండ్ర యమున శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నాయకుల పిలుపు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



ఈ నెల 28న మల్లికార్జున స్వామి శోభయాత్ర జరుగనుందని యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం తిరుపతి యాదవ్ తెలిపారు. ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మహోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడారు. షిర్కే బస్టాండ్ నుంచి తెలంగాణ చౌరస్తా మీదుగా మల్లికార్జున స్వామి దేవాలయం వరకు ఈ శోభాయాత్ర నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మహోత్సవంలో యాదవ కుల బాంధవులు గుప్పెడు బియ్యంతో బోనాల కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దోరగాండ్ల సాంబమూర్తి యాదవ్, రేశవేణి కేశవులు యాదవ్, లక్ష్మన్ యాదవ్, మల్లేష్ యాదవ్, రాజేష్ యాదవ్, కుమార్ యాదవ్, మారం కొమురయ్య యాదవ్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ఆదివారంపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుమ్మరి అంకయ్య కుటుంబాన్ని, దామరకుంట గ్రామ పంచాయతీలో అనారోగ్యంతో మృతి చెందినటువంటి పల్లె బాలరాజు, కనుకుంట్ల పోచయ్య కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర యువజాన నాయకులు జక్కురాకేష్, బిఆర్ ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, ఉప్పు సంతోష్, మానెం రాజబాబు, మున్వర్, కొండపర్తి రవి, శ్రీరాముల రజనీకాంత్, రత్న రమేష్ రెడ్డి, దుర్గం రాజేష్, ముంత బాపు, కుమ్మరి సారయ్య, ఆతుకూరి రాజశేకర్, గుండ్లపల్లి రాజు, వేములవాడ రాజబాబు, ఆతుకూరి సమ్మయ్య, బాసాని రవి, జిల్లెల్ల శంకర్, గోనె రాజిరెడ్డి, మంగలి సత్తి, డాక్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి 3 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ జి.హరిశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనిఖీల్లో పట్టుబడిన 4గురిని శుక్రవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఇందులో ముగ్గురికి జడ్జి మొత్తం 6వేల జరిమానా విధించారని పేర్కొన్నారు. 2వ సారి పట్టుబడిన ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారని, దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

## మల్లారెడ్డిపేట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్‌గా జక్కు నారాయణ

గంభీరావుపేట: ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా జక్కు నారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఇప్పకాయల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము చంద్రం, క్యాషియర్‌గా కాస రవి, రైటర్ గా బండ దేవరాజ్, సోషల్ మీడియా ఇన్చార్జిలు గా బీర ప్రసాద్, రాచర్ల వేణు కుమార్, సలహాదారులుగా బాల్ చందర్, కేశవ చారి, పాతూరి బాలెడ్డిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ పరిపాలనలో పారదర్శకతను పాటిస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి అన్నివర్గాల సహకారంతో ముందుకు వెళ్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విశ్వాసంతో బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అర్ధరాత్రి దొంగతనానికి వచ్చి గ్రామస్తులకు చిక్కిన దొంగ

**దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు**



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం భరత్‌నగర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాల చోరీకి యత్నించి గ్రామస్తులకు దొంగ దొరికాడు. సిద్దిపేట పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన చింతల వెంకటేష్ రాత్రి 12 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించి గ్రామస్తులకు దొరికాడు. గ్రామస్తులు దొంగను పట్టుకుని తంగళ్ళపల్లి పోలీసులకు అప్పగించారు.

## ఉరివేసుకొని గర్భిణీ ఆత్మహత్య

**-అడవీ శ్రీరాంపూర్‌లో విషాదఛాయలు**

**-అత్తింటి వేధింపులే కారణమని ఫిర్యాదు**



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో అంజలి (21) అనే గర్బిణీ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిరది. మల్హార్ మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేష్‌తో అంజలికి గత 8 నెలల క్రితం వివాహం జరిగింది. కొన్ని నెలల పాటు అన్యోన్యంగా సాగిన వారి దాంపత్య జీవితం ఆ తరువాత కలహాలు మొదలయ్యాయి. అంజలి తల్లిదండ్రులు ఆశించిన మేర కట్నం ఇవ్వలేదని భర్త, అత్తింటి వారు వేధింపులకు గురి చేయగా 5 నెలల గర్బిణీ అయిన అంజలి నెల రోజుల క్రితం పుట్టింటికి వచ్చి ఉంటుంది. ఈ క్రమంలో గురువారం రాత్రి ఆమె తల్లిదండ్రులు నిద్రిస్తున్న సమయంలో ఇంటి పైకప్పుకు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడిరది. కాగా సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్‌తోపాటు మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ఐ రవి కుమార్ పరిశీలించి, మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు. కాగా 5 నెలల గర్బిణీ ఆత్మహత్యకు పాల్పడటంతో అడవీ శ్రీరాంపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## మల్కాపేటలో ట్రాక్టర్ ప్రమాదం

**చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి**



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలం మల్కాపేట లో ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ నిరక్ష్యాన్లికి వృద్ధుడు బలయ్యాడు. ట్రాక్టర్ పైనుండి కిందపడి తీవ్రంగా గాయపడిన కర్రోళ్ల నర్సయ్య (64) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన జంగిటి దేవయ్య గడ్డి కుప్పలు తరలించడానికి కర్రోళ్ల నర్సయ్య ను గత నెల 28న తీసుకెళ్లగా, గడ్డి లోడ్ చేస్తున్న సమయంలో యజమాని జంగిటి దేవయ్య సూచన మేరకు ట్రాక్టర్‌పై ఎక్కిన నర్సయ్య, డ్రైవర్ సాగర్ల శ్రీనివాస్ అజాగ్రత్తగా వాహనాన్ని ముందుకు నడపడంతో కిందపడ్డాడు. ఆసుపత్రి చికిత్స అనంతరం ఇంటికి తీసుకువచ్చిన కొద్దిసేపటికే నర్సయ్య మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు కర్రోళ్ల స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌పై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన భారతపు శేఖర్ శుక్రవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం ఆత్మహత్య గల కారణాలు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది




# ప్రజలకోసం పరితపించే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై మాట్లాడడం

**కేటీఆర్ కేసీఆర్ మెప్పు కోసమా**

**మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్**

కథలాపూర్ ప్రభాతవార్త



బిఆర్ఎస్ వేములవాడ పార్టీ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీ   ్మ నరసింహ రావు. ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు స్పందిస్తూ మన స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే పదవి కంటే ముందు ప్రజల మధ్య ఏ విధంగానైతే సాదా సీదాగా తిరిగారో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రభుత్వ విప్ అయిన అలసిపోకుండా. ప్రజా జీవితంలో ప్రజల బాగోగులు తెలుసుకుంటూ. సమస్యల పరిష్కారానికై ఒక ఇంటి పెద్దగా ముందు ఉంటూ ప్రతి గ్రామ గ్రామాన ఉన్న సమస్యలకు పరిష్కార మార్గం తానై నడుస్తున్నారన్నా విషయం ప్రతి ఒక్కరికి తెలుసు, మీరంటున్నారు ముఖ్యమంత్రి మెప్పు పొంది ఇంకా పదోన్నతులు పొందడానికి ఆయన ప్రయత్నం అని. చెలిమెడ లక్ష్మి   ్మ నరసింహారావు అలాంటి విధివిధానాలు మీ బిఆర్ఎస్ పార్టీలో ఉన్న విషయం ప్రజలందరికీ తెలుసు. అందుకు సాక్షాత్తు నిదర్శనం మీరే. మీ పార్టీలో మీకు గుర్తింపు లేకపోతే ప్రజాసేవ చేయండి. తప్ప ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజల మనిషి అయిన ఆది శ్రీనివాస్ పై అసత్య ప్రచారాలు అన్ పార్లమెంటరీ పదాలు వాడితే సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు, స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్లలో జరిగిన సభలో ప్రజాముఖంగానే తెలిపారు. ఆది శ్రీనివాస్ నిరంతరం ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా వ్యవహరించే వ్యక్తి అని అంతకన్నా సాక్ష   ్యం ఇంకేముంది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, మండల్ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, కస్తూరి నరేష్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భీమారం మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షురాలిగా పుల్లూరి ఉమారాణి ఎన్నిక

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్పంచ్‌ల సమావేశంలో భీమారం మండల సర్పంచ్‌ల ఫోరమ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అభివృద్ధి పనుల సమన్వయం, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం ఈ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గ అధ్యక్షురాలుగా పుల్లూరి ఉమారాణి, ఉపాధ్యక్షులుగా వెల్మల సుప్రియ హరీష్, జనరల్ సెక్రెటరీగా మకిలి కావేరీ కుమార స్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు పుల్లూరి ఉమారాణి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తోటి సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అందరి సహకారంతో కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ సర్పంచ్‌ల ఐక్యతను చాటుతూ భీమారం మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నెగూడెంలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

భీమారం ప్రభాతవార్త:



భీమారం మండల పరిధిలోని మన్నెగూడెం గ్రామంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతులను గౌరవించుకుంటూ, సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల శాఖ నిర్వాహకులు బికే రాజేశ్వరి గారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా, పండించిన ఆహారం విషతుల్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాచీన పద్ధతుల్లో సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరగడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నివేదితమనోజ్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అన్నదాతల సంక్షేమమే లక్ష   ్యంగా ప్రతి రైతు సేంద్రీయ పద్ధతుల వైపు మళ్లాలని కోరారు. గ్రామంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఆర్థిక సాయం అందజేత

భీమారం, ప్రభాతవార్త :



మానవత్వానికి సరిహద్దులు లేవని ముంబైలో నివసిస్తున్న ఒక ప్రవాసి నిరూపించారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద కుటుంబం దీనస్థితిపై ఇటీవల వార్త దినపత్రికలో ప్రచురితమైన "ఆపదలో ఉన్న పేద కుటుంబానికి మిత్ర సొసైటీ అండ" అనే వార్తకు స్పందన లభించింది. ఈ వార్తను గమనించిన ముంబయిలో నివసిస్తున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన చెక్కరికోట నందకిశోర్ కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, బాధిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. మన్నెగూడెంగ్రామానికి చెందిన పిస్క లక్ష్మి   ్మ కుటుంబం ప్రస్తుతం తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న నందాకిశోర్, వారి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని శనివారం మన్నెగూడెం పద్మశాలి సంఘం ప్రతినిధుల ద్వారా బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమం లో మన్నెగూడెం పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కటకం శ్రీనివాస్, సంఘ సభ్యులు దాసరి పరంధామ్, కటకం చిన్నభూమయ్య, వడ్లకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలతో ఎర్రజెండా పునీతం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కొండాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతవసంతాల ముగింపు ఉత్సవాలు గ్రామ శాఖ కార్యదర్శి చెరుకూరి రాజేశం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఎద్దండి భూమయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎర్ర జెండా కింద అనేక పోరాటాలు, అసువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలితాలను గురించి మాట్లాడారు. 1925 డిసెంబర్ 25 న పుట్టిన భారత కమ్యూనిస్టు పార్టీకి నిండాయని 100 సంవత్సరాలు నిండి ఎర్రజెండా ఎన్ని చీలికలుగా చీలిన పేదల పక్షాన నిలిచి త్యాగాలతో పునీతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కార్యదర్శి మునుగూరి హనుమంతు, ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి ఎదులాపురం దుబ్బరాజం, గ్రామ వికాస ఐక్యవేదిక అధ్యక్షులు పిట్టల నారాయణ, ప్రజానాట్యమండలి ప్రెసిడెంట్ చిట్యాల లక్ష ్మణ్, కార్యకర్తలు రాంపెల్లి రవీందర్, బొల్లె రాజం, ఎదులాపురం శ్రీనివాస్, అనుమల బుచ్చన్న, తాటిపాముల చిన్నన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణమే సీపీఐ వర్గ రహిత లక్ష్యం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం హక్కుల కోసం సమ సమాధాన నిర్మాణమే ధ్యేయంగా వర్గ రహిత దోపిడీ నిర్మూల కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడింది కమ్యూనిస్టు పార్టీని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం తెలిపారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలో సి. ప్రభాకర్ భవన్ నందు, అల్లమయ్య గుట్ట భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ జెండాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వాతంత్ర పోరాట ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కొరకు బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుంచి రాళ్లదోలుటకు కీలక పాత్ర పోషించింది అన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మోలానా, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, సిపిఐ పట్టణ నేతలు ఎండి ముక్రం, అన్నం రాదా, మచ్చ గరుడాద్రి, రామిల్ల రాంబాబు, మనోహర్, అందే వంశీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నేతలు ఎండి సమీర్, మహమ్మద్ అలీ, సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య, కొక్కుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## రబ్బరు తయారీపై విద్యార్థుల క్షేత్ర సందర్శన

భీమారం, ప్రభాతవార్త:




భీమారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పి హెచ్ఎస్ వెంకటరావుపేట పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు కర్ణాటక రాష్ట్రంలోని ప్రాంతంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా అక్కడి రబ్బరు తోటలను సందర్శించి, రబ్బరు సాగు, తయారీ విధానంపై విద్యార్థులు అవగాహన పెంచుకున్నారు. రబ్బరు చెట్ల నుండి పాలను సేకరించే ప్రక్రియను విద్యార్థులు ఆసక్తిగా గమనించారు. రబ్బరు చెట్టు బెరడును శాస్త్రీయ పద్ధతిలో కోయడం, సేకరించిన పాలను ప్రాసెసింగ్ యూనిట్లలో షీట్లుగా మార్చడం వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను క్షేత్రస్థాయిలో నేరుగా చూడటం వల్ల విద్యార్థులకు విషయంపై పూర్తి అవగాహన కలిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రత్నాకర్, రాజ మల్లయ్య, కనకయ్య, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలం వెంకటరావుపేట గ్రామంలో ఇటీవల ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కంచి రమేష్‌తో పాటు వార్డు సభ్యులను బంగారు దీపక్ స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బంగారు దీపక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి బాధ్యత ఎంతో గొప్పదని, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసి గ్రామ ప్రజల మనసు గెలుచుకోవాలని కోరారు. డబ్బు, మద్యం ప్రభావం లేకుండా గెలుపొందిన వారికి తమ ఐదేళ్ల పదవీకాలంలో ప్రజాసేవ చేసే అవకాశం లభిస్తుందన్నారు. ఓడిన వారు నిరాశ చెందవద్దని, ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

# ఎర్రజెండాకు నూట ఒకటో వసంతం




## రామగుండంలో ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారత గడ్డపై ఎర్రజెండా ఎగిరి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని నూట ఒకటో వసంతంలోకి అడుగుపెట్టిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఘనంగా జరిగాయి. అధికారంతో సంబంధం లేకుండా శతాబ్ద కాలంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ అని నేతలు స్పష్టం చేశారు.సీపీఐ 101వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సీపీఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని భాస్కరరావు భవన్‌తో పాటు ఖని చౌరస్తాలో పతాకావిష్కరణలు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్‌లు పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. దీనికి ముందుగా రామగుండం నగరంలోని వివిధ డివిజన్లలో కూడా ఎర్రజెండా ఆవిష్కరణలు జరిగాయి. ఎల్‌బీనగర్‌లో మార్కపురి సూర్య, జవహర్‌నగర్‌లో సిర్ర మైసయ్య, జనగామలో తొడుపునూరి రమేష్ కుమార్, లెనిన్‌నగర్‌లో తాళ్లపల్లి మల్లయ్య, పవర్ హౌస్ కాలనీలో మాటేటి శంకర్, రామ్‌నగర్‌లో చింతం భూమయ్యలు పతాకాలను ఎగురవేశారు.అనంతరం భాస్కరరావు భవన్, ఖని చౌరస్తాలో జరిగిన సభల్లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ–వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం మా ట్లాడారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన సీపీఐ నేటివరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థుల హక్కుల కోసం చట్టసభల్లో కీలక చట్టాలు చేయించిన ఘనత పార్టీదని వారు గుర్తుచేశారు.స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలకులపై పోరాడుతూ అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణాలు పొందారని, తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్ర సీపీఐదని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ సీపీఐ కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధనకు దోహదపడిందన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐనేనని వక్తలు స్పష్టం చేశారు.సీపీఐ వంద సంవత్సరాల పూర్తి సందర్భంగా వచ్చే జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న శత వార్షికోత్సవ ముగింపు భారీ బహిరంగ సభను కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, మార్కపురి సూర్య, కన్నం లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేష్ కుమార్, రంగు శ్రీను, రేణిగుంట్ల ప్రీతం, ఆసాల రమ, శనిగరపు చంద్రశేఖర్‌తో పాటు పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి.

## టిపిఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) సంఘం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్యలు పిలుపునిచ్చారు. ఈ నెల 28, 29న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న టిపిఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను పెద్దపల్లి కావాపూర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభలకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రైతులు, కూలీలు, మహిళలు, యువజన, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశ, కె.రాజు, బి.సుధాకర్, ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, బాలసాని రాజయ్య, నారా వినోద్, రెడ్డిరాజుల సంపత్, బండి శంకర్, శ్రీపతి రాజగోపాల్, పార్వతి, సతీష్, నరేష్ పాల్గొన్నారు.

# గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం


## టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం అయ్యాయని టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విమర్శించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిపై యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి 47 హామీలు, ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్‌టి యుసి 6 గ్యారంటీలు 39 హామీలు మేనిఫెస్టోలో పెట్టి కార్మిక వర్గానికి కచ్చితంగా హామీలను అమలు చేస్తామని మభ్యపెట్టి గెలిచిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. గతంలో ఉన్న హక్కులు కూడా పోయే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయని అన్నారు. గత తొమ్మిది నెలలుగా ఒక్క మెడికల్ బోర్డు కూడా నిర్వహించిన పాపాన పోలేదని విమర్శించారు. పారదర్శకంగా 100శాతం మెడికల్ ఇన్వాల్యు యేషన్తో ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని చెప్పి 24 నెలలు దాటిన 5 మెడికల్ బోర్డులే నిర్వహించడం జరిగిందన్నారు. గత గుర్తింపు కార్మిక సంఘంగా టిబిజికెఎస్ 70కి పైగా హక్కులను సింగరేణి కార్మిక వర్గానికి సాధించడం జరిగిందని, కోల్ ఇండియాలో లేని విధంగా 18 రకాల అదనపు హక్కులను తీసుకురావడం జరిగిందన్నారు. సింగరేణి కార్మిక వర్గం హక్కులను పరిరక్షించగలిగిన ఏకైక సంఘం టిబిజికెఎస్ అని అన్నారు. అనంతరం యూనియన్‌లో చేరిన 50 మందికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలు పలువురు నాయకులు,

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన సుల్తాన్‌పూర్ పంచాయతీ పాలక వర్గం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ నూతన సర్పంచ్ కవ్వంపల్లి బాపయ, ఉప సర్పంచ్ తానిపర్తి రమేష్ రావు, వార్డ్ సభ్యులు కవ్వంపల్లి గోపాల్, ఇతర ప్రజాప్రతినిధులను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డుమెంబర్లను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి పట్ల తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# క్వార్టర్ కౌన్సెలింగ్

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఉద్యోగులకు సెంటినరీకాలనీలోని స్యెరిటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. 195 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 103 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 38 మంది ఉద్యోగులు హాజరై, 29 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్ఓటుజీఎం ఎం.రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతి రావు, సాయి కృష్ణ, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మహిపాల్, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్యారెడ్డి, మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానించిన బిజెపి నాయకులు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణం శాంతినగర్ చెందిన నిరుపేద నేత కార్మికుడు మెరుగు రమేష్ దంపతుల కూతురు ధనుశ్రీ ఐ ఐ టి జాతీయస్థాయిలో ఓబీసీ 4004 ర్యాంకు సాధించింది. జార్ఖండ్ రాష్ట్రంలోని ఐఐటి ధన్బాద్ లో సీటు సాధించడంతో శుక్రవారం సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ తన్నశ్రీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రోత్సాహక పారితోషకం అందజేశారు . ధనుశ్రీ తంగళ్ళపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్ లో పదవ తరగతి వరకు చదువుకుంది . కాలనీవాసులు ధనశ్రీని అభినందించారు.

## ఎఎల్‌పిని సందర్శించిన సింగరేణి డైరెక్టర్

రామగిరి, ప్రభాతవార్త:




సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ శుక్రవారం సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకుంటున్న చర్యలను డైరెక్టర్ వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ లాంగ్ వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించి, భద్రతపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. తదుపరి వారు గనిలోని వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను, నూతన ప్యానెల్ పనులను పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయాలన్నారు. భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారి వెంట కార్పొరేట్ సేఫ్టీ జీఎం కె.సాయిబాబా, రామగుండం రీజనల్ సేఫ్టీ జీఎం ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్ఓటుజీఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, సర్వే అధికారి హన్మండ్లు తదితరులున్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

అయ్యప్ప నామ స్మరణతో మారుమోగిన ఆలయం.

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగరరావు ఆధ్వర్యంలో మహా పడిపూజ.





**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగరరావు సరోజన దంపతుల,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 29వ వార్షిక మహా పడిపూజ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్త మాచార్యుల కరకమములచే వేద మంత్రోచ్ఛరణల మధ్య అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకులు,మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇంటి నుండి పూలను స్వాముల భజనల తో ఎదురుకోలుగా ఆలయానికి తీసుకు వచ్చారు. అనంతరం గణపతి,సుబ్రహ్మణ్యం, అయ్యప్ప మూల విరాట్లకు పుష్పార్చన నిర్వహించారు. మహా పడిపూజలో భాగంగా గణపతి గౌరీ, సుబ్రహ్మణ్యం కలిశా గంటా,శంకు అఖండ జ్యోతి,అయ్యప్పకు పంచామృత అభిషేకాలు నిర్వహించి,18 మెట్ల కు పూజ నిర్వహించి, పదినిమిట్టాంబడిని వెలిగించి స్వామి వారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అయ్యప్ప దీక్ష స్వాములు భక్తి పాటలతో, భజనలతో,భక్తులు అయ్యప్ప నామ సంకీర్తన చేశారు.కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాధ కార్యక్రమం ఏర్పాటు చేయగా..భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈకార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి,మాజీ మున్సిపల్ cచెర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ,మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు,అయ్యప్ప గురు స్వాములు మంత్రి అంజయ్య,గంగుల వివేక్, ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి ప్రవీణ్,ఉపాధ్యక్షుడు అంకతి భరత్,చేపూరి రాము,ఉజగిరి శ్రీనివాస్,చిలమంతుల శివ,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,విశాల సహకార సంఘం చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి ,ఒజ్జల బుచ్చిరెడ్డి,అవుట్ల లక్ష్మణ్,బాసెట్టి హరీష్,జిందం శ్రీనివాస్,జెట్టి లక్ష్మణ్,తోట ప్రసాద్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవీ విరమణ అనివార్యం

ఘనంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్ పదవీ విరమణ అభినందన సభ.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు.





**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ పదవీ విరమణ అనివార్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని వేంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మెరుగు అశోక్ గౌడ్ ఉద్యోగ పదవీ విరమణ అబినందన సభ వేంపేట ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ. .పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్ మండలంలో వివిధ గ్రామాల్లో ప్రజలకు,ప్రజాప్రతినిధులకు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అశోక్ గౌడ్ ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ ఉద్యోగ బాధ్యతలను బాధ్యతయుతంగ నిర్వహించారని పేర్కొన్నారు. ఎంపిడిఓ సురేష్ మాట్లాడుతూ..అశోక్ గౌడ్ పంచాయతీరాజ్ శాఖలో 44 సంవత్సరాలుగా అంకిత భావంతో సేవలను అందించారని, అధికారులు, సహ ఉద్యోగుల,ప్రజల మన్ననలు పొందారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్ పద్మ లను తోటి ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వేంపేట సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భీమేష్ రెడ్డి,మెట్‌పల్లి ఎంపివో మహేశ్వర్ రెడ్డి, వేములవాడ ఎంపివో రమేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోమిరెడ్డి విజయ్ ఆజాద్,మాజీ జడ్పీటిసి ఆకుల లింగారెడ్డి,మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కాంగ్రెసు పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం,బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి, నాయకులు కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

వెల్లుల్ల గ్రామ సర్పంచ్ తిరుపతికి అభినందన కార్యక్రమం.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు.

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నూతన సర్పంచులు,పాలకవర్గం కలిసి కట్టుగా కృషి చేయాలని కాంగ్రెసు పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు.మండలంలోని వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి ప్రమాణ స్వీకారం,అభినందన సభ కార్యక్రమం శుక్రవారం వెల్లుల్ల గ్రామంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని నూతన సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని,ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ప్రమాణ స్వీకారం చేసిన గూడూరు తిరుపతి,ఉప సర్పంచ్ అనిరెడ్డి శేఖర్,వార్డ్ సభ్యులను జువ్వాడి నర్సింగరావు సత్కరించారు.అలాగే గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని, అందుకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ప్రభుత్వ పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.అనంతరం గ్రామానికి చెందిన వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 25 వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.వెల్లుల్ల గ్రామంలోని మహాలక్ష్మి ఆలయానికి వెళ్లే రోడ్డుకు జువ్వాడి రత్నాకర్ రావు రోడ్డుగా నామకరణం చేశారు. అలాగే ఎస్ డీ ఎఫ్ నిధుల నుండి రామచంద్రంపేట మున్నూరు కాపు సంఘ భవనానికి మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని,విట్టంపేట విడీసీ భవనానికి నాలుగు లక్షల రూపాయల ప్రొసీడింగ్ లను జువ్వాడి నర్సింగ్ రావు అందజేశారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు ఆకుల లింగారెడ్డి,రాధ శ్రీనివాస్,నాయకులు కోమిరెడ్డి విజయ్ ఆజాద్,మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు అంజిరెడ్డి,జెట్టి లింగం,మాజీ ఎంపీటీసీ నూతుల రాజారెడ్డి, హరీష్ యాదవ్,రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# మెట్‌పల్లి వార్త



## గౌడ కుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గౌడ సంఘం అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కాచిగూడ లో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ గౌడ సమాజం అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే సమైక్యతే ప్రధాన బలం విద్య, ఉపాధి, రాజకీయ బాగస్వామ్యం ద్వారా సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గతంలో గౌడ సమాజం సాధించిన విజయాలను గుర్తు చేస్తూ నేటి యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు వెనుకబడిన వర్గాల సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. గౌడ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ అనంతరం ఆదర్శ కిరణం అనే క్యాలెండర్ ను టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అలాగే మెట్ పల్లి పట్టణానికి చెందిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెట్లపల్లి ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదారి రాము గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, మేధావులు, యువత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బద్దం గోపి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం గ్రామం నుంచి గ్రూప్ 2 గ్రూప్ 3 లో ఉద్యోగాలు సాధించిన ముగ్గరిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన పెంతల నరేష్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో సబ్ రిజిస్టర్ గా విధులను నిర్వర్తిస్తున్నాడు. అలాగే గ్రూప్ 3 లో ఉద్యోగం సాధించిన ఇట్టేడి ప్రశాంత్ రెడ్డి హైదరాబాదులోని పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించిన దిలారి విక్రం నిర్మల్ జిల్లా కుంటాల మండలం వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. వీరిని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత ఇలాంటి ఉద్యోగాలు మరెన్నో మన గ్రామ యువకులు సాధించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఏలేటి చిన్నారెడ్డి, జెడి సుమన్, సుంకెం రాజశేఖర్, జింక శీను, ఒద్దే రాజు, రాకేష్, విపుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు సర్పంచులు ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**-సిపిఎం సర్పంచ్ వార్డు మెంబర్‌లకు అభినందన**

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా గెలుపొందిన కమ్యూనిస్టు సర్పంచులు గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా గెలుపొందిన సిపిఎం సర్పంచ్ వార్డ్ మెంబర్ ల అభినందన సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరయ్యారు . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. పల్లెల్లోని ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించాలని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని తెలిపారు. రాబోయే మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల లో సిపిఎం అభ్యర్థులు గెలుపొందేలు దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్న నాయకుడికి ప్రజలు ఎప్పుడు పట్టం కడతారని ఇందుకు నిదర్శనం



నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ వార్డు మెంబర్లు ఆదర్శమన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు, సిపిఎం రాష్ట్ర నాయకులు కే వి ఎస్ ఎన్ రాజు , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , జవ్వాజి విమల , మల్లారపు అరుణ్ కుమార్ , కోడం రమణ జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య , గురజాల శ్రీధర్ , మల్లారపు ప్రశాంత్ , అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , శ్రీరాముల రమేష్ చంద్ర వివిధ ప్రజా సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ విస్తరణకు దరఖాస్తుల స్వీకరణ

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :




కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ విస్తరణకు దరఖాస్తుల ను స్వీకరిస్తున్నట్లు పిసిసి పరిశీలకులు పక్రుద్దీన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన కార్యవర్గ విస్తరణ దరఖాస్తుల స్వీకరణకు ముఖ్యఅతిథిగా పిసిసి పరిశీలకులు పక్రుద్దీన్ హాజరయ్యారు . ఈ సందర్భంగా పరిశీలకు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ విస్తరణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు . ఉదయం 10గం నుంచి సాయంత్రం 4 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు . జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి పరిశీలించి అర్హులైన వారికి పదవులను కేటాయించనున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తమ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు 150 దరఖాస్తులను స్వీకరించినట్లు పరిశీలకు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు, మైనార్టీ సెల్ నాయకులు సాహెబ్, మాజీ కౌన్సిలర్లు రాగుల జగన్, వేములవాడ బ్లాక్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కొమురయ్య, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రాచర్ల గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సాహెదా బేగం గౌస్, సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, కొండూరి గాంధీరావు, గొట్టె రుక్మిణి, కూతురు వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రెడ్డిమల్ల భాను, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:




మండలములోని సిరికొండ గ్రామంలో శుక్రవారం గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలోస్థానిసర్పంచ్ గొడుగు విఠల్ పాల్గొని మందులు వేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పూర్ణిచెంద్రిక,అసిస్టెంట్ చంద్రయ్యతదితరులు పాల్గొనారు.

# శ్రీ కృష్ణ గోశాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలక వర్గానికి సన్మానం


ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ నూతన పాలక వర్గాన్ని గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు.నూతన సర్పంచుగా ఎన్నిక యిన మామిడి రాజు ను,ఉపసర్పంచ్ మూగ నాగరాజు శర్మ ల తోపాటు వార్డు సభ్యులను సన్మానించారు.అంతే కాకుండా కందికట్కూర్ గ్రామ సర్పంచు చింతపెల్లి విజయమ్మను గ్రామ ముదిరాజ్ సోదరులు సన్మానించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు రాంకిషన్,రాము,కిశోర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,కనకయ్య, ప్రదీప్ రెడ్డి,చక్రధర్ రెడ్డి,రేగుల కార్తీక్,సుమన్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

తంగళ్ళపల్లిప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునిగేలా రాజు ఆధ్వర్యంలో ఆవిష్కృతమైన నూతన సంవత్సర (2026 ) క్యాలెండర్ ను సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జే (టోనీ) , బైరినేని రాము, సత్తు శ్రీనివాస్ రెడ్డి,పొన్నాల పర్శరాము, సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య, తాడూర్ సర్పంచ్ సదానందం, గుగ్గిళ్ళ భరత్ గౌడ్, చిన్నమనేని ప్రశాంత్,మీరాల శ్రీనివాస్, భారతవ్వ, రేణుక, వెంకట్, ఖాదర్, జి. శ్రీనివాస్, శ్రీరామ్,తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐకి100 ఏండ్ల చరిత్ర

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాది100 ఏండ్ల చరిత్ర అని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రములో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్, కౌన్సిల్ సభ్యులు సావనపెల్లి మల్లేశం మండల నాయకులు ముత్యాల మల్లారెడ్డి, జుట్టు అఖిల్, వేములవాడ హరీష్, సావనపెల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.






# నట్టల మందుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో గొర్రెలు మేకలకు శుక్రవారం నట్టల మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని పలు మేకలు గొర్రెలకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, పశు వైద్య సిబ్బంది రామానుజాదాస్, రామ్ రెడ్డి లతో పాటు గొర్రెల మేకల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా రాజశేఖర్ రెడ్డి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా పుర్మాని రాజశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బాలసాని పరశరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు సర్పంచుల,సమస్యల పరిష్కారానికి,ఐక్యతకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మాజీ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు,మండల సర్పంచులు, ఉప సర్పంచ్ లు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ కు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోనూతనంగా ఎన్నికైన సర్పంచ్ గన్నేరం వసంత,ఉప సర్పంచ్ ఎలవేని రమేష్ వార్డు సభ్యులు లింగపెల్లి అనిల్ లను శుక్రవారం గ్రామ చాకలి ఐలమ్మ యువ సేన సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ శ్రీనివాస్, సాయి,సందీప్, కృష్ణ, రమేష్,దినేష్, అజయ్,సంజిత్,వేణు, స్వామి వేణు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న సిపిఐ

◆భారత గడ్డపై ఎర్ర జెండాకు 100 సంవత్సరాలు

◆పీడిత వర్గాల విముక్తి కోసమే ఎర్రజెండా

◆సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల కోసం, నిరంతరం వారి హక్కుల కోసం, ప్రజల పక్షాన కార్మికుల, కర్షకుల, పక్షాన సిపిఐ పోరాటాలు చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. సిపిఐ 101వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ వద్ద శుక్రవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ సిపిఐ ఆవిరవించినప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల, కర్షకుల, విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నదని అన్నారు. అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు




వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18 నాడు ఖమ్మంలో నిర్వహించే ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల కార్యదర్శి పూసల రమేష్, సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, పెద్దపల్లి పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు బాలసాని లెనిన్, చంద్రగిరి ఉదయ్, పెర్క శివ, పెర్క శ్రీకాంత్, ఆరెపల్లి రాకేష్, కల్లేపల్లి రవి, ఇరుగురాళ్ల వంశీ తదితరులున్నారు.

# గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

## సర్పంచులు, వార్డు సభ్యులకు ఘన సత్కారం

గోదావరిఖని , ప్రభాతవార్త







గ్రామీణ పాలనను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంతర్గాం-పాలకూర్తి మండలాలకు చెందిన నూతన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

### సర్పంచులకు నేరుగా నిధులు - సీఎం నిర్ణయం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కీలక ప్రకటన చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నిధుల నుంచి మేజర్ గ్రామపంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామపంచాయతీలకు రూ.5 లక్షలు నేరుగా సర్పంచుల ఖాతాలకు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు.ప్రజలతో మమేకమై పనిచేయాలికొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, గ్రామాల అవసరాలను అర్థం చేసుకుని పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు."గ్రామాల్లో అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది" అనే దృఢమైన ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు.రైతులే కేంద్రంగా పాలప్రజాపాలనలో భాగంగా రైతులకు సాగు నీరు, తాగు నీరు అందించడంతో పాటు సకాలంలో పంట సాగుకు అవసరమైన సహకారం ప్రభుత్వం అందిస్తోందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, సన్న, చిన్నకారు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. రైతులను సంపన్నులుగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలవుతున్నాయని వివరించారు.

### ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

గ్రామ పాలకులు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలేని పల్లెలుగా గ్రామాలను తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తేనే గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ దిశగా తనవంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

# కిసాన్ గ్రామీణ మేళాకు తరలిన రైతులు



రాయికల్ ప్రభాతవార్త:

జాతీయ కిసాన్ జాగారణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ గ్రామీణ మేళాకు శివాజీ రైతు గోనెరెడ్డి సంఘం రాయికల్ కి చెందిన 20 మంది రైతులు హాజరైనారు. ఈ మేళా లో రైతుబాగుకై ,పల్లె ప్రగతికై ,రైతు ఆదాయ పెంపుకై, కొత్త కొత్త సాంకేతిక విషయాలపై ఈ మేళాలో రైతులకు వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఉత్పత్తులు, మరియు పనిముట్ల, విత్తనాల కంపెనీల ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులకు కొన్ని కంపెనీల విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, మరియు ఇతర వస్తువులను తక్కువ ధరలకే అందజేశారు. ఈ సందర్భంగా శివాజి రైతు సంఘం సభ్యులు ఈ కార్యక్రమ నిర్వాహకులు జాతీయ కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు పొలసాని సుగుణకర్ రావు గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ డైరెక్టర్ పడిగెల రవీందర్ రెడ్డి ,పాతూరి రమాపతి రెడ్డి, మోటకాడి మోహన్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి ,కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కడపటి రాజేందర్ రెడ్డి, పాతూరి జలపతి రెడ్డి ,జిల్లాల గంగారెడ్డి ,జిల్లాల సుధాకర్ రెడ్డి ,జిల్లాల సతీష్ రెడ్డి, పడిగెల కిషోర్ రెడ్డి, లక్కాడి శ్రీనివాస్ రెడ్డి ,పటేల్ గంగారెడ్డి, కడపటి మోహన్ రెడ్డి ,తురగ నవీన్ రెడ్డి, కుర్మ సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుటాం

### వెనువెంటనే సమస్యలని పరిష్కారిస్తున్న సర్పంచ్

రాయికల్ ప్రభాతవార్త:



మహితపూర్ గ్రామంలో దాదాపుగా రెండు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ లకు సర్పంచ్, వార్డ్ మెంబర్స్ లేకపోవడంతో ప్రతీ గ్రామం లో సమస్యలు పరిష్కారం కాక ప్రతీ పనులు ఎక్కడికక్కడే పేరుకు పోవడంతో ప్రతీ గ్రామం లో మురికి కాలువలు,వీది దీపాలు, రోడ్లు శుభ్రం అనేమైనటువంటి పనులు జరగక పోవడంతో అన్ని పనులు పెండింగ్ లోనే ఉన్నాయి..ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ లో సర్పంచ్, వార్డ్ మెంబర్స్ ఎన్నికలు పెట్టినా ప్రతీ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ పాలక వర్గం ఏర్పాటు చేసిన ప్రభుత్వం నకు అందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.. మహితపూర్లో గత కొంత కాలంగా పేరుకుపోతున్నటు వంటి పనులు మురికి కాలువలు,రోడ్ల పైన చెత్త చెదరం పేరుకు పోవడంతో,దాన్ని శుభ్రం చేయిస్తు గ్రామం లో చాలా ఏరియాల్లో వీధి దీపాలు లేనందున గ్రామం లో అంతటా తిరుగుతూ గ్రామంలో స్తంబాలకి వీధి దీపాలు(స్ట్రీట్ లైట్స్) పెట్టించడం జరిగింది.., గ్రామంలో వీధి దీపాలు బిగిస్తున్న సమయం లో గ్రామ ప్రజలు మా దగ్గర కరెంట్ బల్బ్ చెడిపోయిందని బల్బు వెలుగితేలేవు అని పలువురు చరవాణి ద్వారా గ్రామ సర్పంచ్ గారు సమాచారం ఇవ్వడం ద్వారం గ్రామ సర్పంచ్ గారు వెను వెంటనే స్పందించి అక్కడ ఉన్నటువంటి స్తంభాలకు వీది దీపాలు బిగించడం జరిగింది..,గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన పనులు దగ్గర ఉండి పర్యవెక్షిస్తూ పనులు చేపట్టడంతో గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా అభినందనలు తెలుపు తున్నారు..ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తలారి నాగమణిరాజేష్,ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, వార్డు సభ్యులు బూస గంగమల్లయ్య, అనుమల్ల రమ,లింగం పెల్లి లక్ష్మణ్,బొమ్మెన లక్ష్మి,కొల్ల ప్రమీల,నేమిళ్ల లత జగిత్యాల జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజ రెడ్డి,అనుమల్ల సత్యనారాయణ,కొల్ల నారాయణ,నేమిళ్ల స్వామి రెడ్డి,కొల్ల బుచ్చి రెడ్డి, లంకదాసరి తిరుపతి, బొమ్మెన బాబు,కర్నె నారాయణ, శ్రీనివాస్,గంగాధర్ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ, శ్రీరాములపల్లి గ్రామాలలో శుక్రవారం రోజున పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్లు మహమ్మద్ షాబుద్దీన్, కదర్ల స్వప్న నరేంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ నట్టల వల్ల జీవాలకు రక్తహీనత ఏర్పడి నీరసానికి గురవుతాయని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోవడం వల్ల అనేక రకాల రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు.ఈ నెల 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నట్టల నివారణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ చేపడుతున్న ఈ ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు మహమ్మద్ షాబుద్దీన్, కదర్ల స్వప్న నరేంద్ర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నమిలికొండ, శ్రీరాములపల్లి గ్రామాల ఉప సర్పంచులు గోనేపల్లి ప్రశాంత్, సి. నర్సయ్య, వార్డు సభ్యులు, పశు వైద్య సహాయక సిబ్బంది రాజేశం, గౌశుద్దీన్, రాజు, రైతులు పాల్గొన్నారు.



## కొత్తపెల్లి ఇసుక క్వారీ పరిశీలన..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ లు ఎమ్మెల్యే కవ్వంపల్లి



సత్యనారాయణ తో కలిసి కొత్తపెల్లిలోని ఇసుక క్వారీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక తీసే విధానం, ఇసుక రవాణా గురించి కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూగర్భ జలాలను కాపాడుతూ ఇసుకను తీయాలని సంబంధిత కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. క్వారీలో ఇసుక వాగునుంచి తీసే విధానాన్ని పరిశీలించారు.

## ఘనంగా సీపీఐ శత జయంతి వేడుకలు....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావించి నేటితో 100 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీపీఐ శత జయంతి వేడుకలను మండలం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని పొలంపల్లి గ్రామం లో సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ శతా బ్ది యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. కార్మికులు, రైతులు, పేదలు కోసం చేసిన పోరాటాలు చిరస్థాయిగా నిలిచాయని అయన అన్నారు. కార్యక్రమం లో మండల సహాయకార్యదర్శి పిట్టల శ్రీనివాస్, యం ఎల్లాస్వామి, పి. తిరుపతి, యం శ్రీనివాస్, దళపతి, మల్లేష్, ఐలయ్య, హరీష్ పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ పరామర్శ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన ఉప్పులేటి కొమురవ్వఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని



సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పరామర్శించారు అనంతరం ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కొలిపాక రాజమోళి, గుర్రం జగదీశ్, కొలిపాక కిరణ్, ఉప్పుల శ్రీనివాస్, పార్నంధి పొశమల్లు, ముంజం ఓదెలు, నిమ్మనగొట్టు లక్ష్మయ్య, కామెర బొందయ్య, మార్క సారయ్య, నిమ్మనగొట్టు అంజయ్య, పార్నంది సంపత్, బొంతల శ్రీనివాస్, సుదగోని సదయ్య, పార్నంధి మల్లయ్యా, బోయినీ శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దళిత కాలనీ పై ఎన్ఆర్ఐ మమకారం..

### స్మశాన వద్ద బోర్ పంపు, స్నానపు గదుల నిర్మాణం..

### వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని దళిత కాలనీలకు రెండు చోట్ల స్మశాన వాటిక వద్ద గ్రామానికి చెందిన కోరుకంటి మధుసూదన్ రావు( ఎన్ఆర్ఐ ) సొంత ఖర్చులతో బోరు పంపు, స్నానపు గదులను నిర్మాణం పనుల కోసం శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ



సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, పాలకవర్గం, గ్రామా నేతలు ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా కోరుకంటి మధుసూదన్ రావు పోటీ చేపట్టి ఓటమి చెందినప్పటికీ నిరుత్సాహ పడకుండా ప్రజలపై ఉన్న మమకారంతో గ్రామ ప్రజలకు తమ వంతు గా ఏదో చేయాలని తపనతో గ్రామంలోని మాదిగ, మాల కాలనీ ప్రజల స్మశాన వాటిక వద్ద సౌకర్యం కోసం బోరు పంపు, స్నానపు గదులను, విద్యుత్ సౌకర్యం తో పాటు పలు సౌకర్యాలను సుమారు రూ. 14 లక్షల వరకు సొంత ఖర్చులతో నిర్మించడం గొప్ప విషయమని కొనియాడారు. గ్రామానికి చెందిన కోరుకంటి మధుసూదన్ రావు ( ఎన్ఆర్ఐ) ని దళిత కాలనీ ప్రజలు అడగకుండా కాలనీ ప్రజల సమస్య లను తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆయనకు రాబోయే రోజుల్లో గ్రామస్తులు, దళిత కాలనీ ప్రజలు అండగా నిరువాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కాలనీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ శివారులో శుక్రవారం రోజున పేకాట ఆడుతున్న ఏడుగురిని చిగురుమామిడి పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సాయికృష్ణ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. గ్రామ పంచాయతీ సమీపంలోని ప్రాంతంలో పేకాట ఆడుతున్న రమేష్, చంద్రయ్య, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, సాదిక్, కొమురయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ. 4,240 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై తెలంగాణ గేమింగ్ చట్టం సెక్షన్ 9(1) ప్రకారం క్రైం నంబర్ 265/2025గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. మండలం లో డ్రగ్స్, గంజాయి కదలికలు ఏమైనా మీ దృష్టికి వస్తే పోలీస్ లకు వెంటనే సమాచారం అందించాలని, వివరాలు కూడా గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై అంటున్నారు.

## అనారోగ్యంతో యువకుడి మృతి..

### సర్పంచ్ కిషన్ రావు రూ. 5 వేలు అందజేత..

**మానకొండూర్, ప్రభాతవార్త :**


మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన బొబ్బిలి రమేష్ (38) అనే యువకుడు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి రూ. 5116/ రూపాయలను ఆర్థిక సహాయంగా గ్రామ సర్పంచ్ కిషన్ రావు అందజేశారు.

## సర్పంచ్ ను సన్మానించిన అడిషనల్ డీసీపీ శ్రీనివాస్

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావును రామగుండం కమిషనరేట్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ శుక్రవారం ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. పెంచాలా కిషన్ రావు గ్రామసర్పంచ్ గా విజయం సాధించిన సందర్భంగా కరీంనగర్ లో ని వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ సర్పంచిగా గ్రామాన్ని అభివృద్ధి చేపట్టి, ప్రజలకు మరింత సేవలు అందించాలని డీసీపీ శ్రీనివాస్ అన్నారు.

# కరీంనగర్ వార్త



## కెసిఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఖబర్దార్

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు

**మానకొండూర్, ప్రభాతవార్త:**

పాలమూరు ఎత్తిపోతల పథకంపై మాజీ సీఎం కేసీఆర్ పై కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ఖండించారు. తెలంగాణ నదులు, వాటి సామర్థం, టీఎంసీలు-క్యూబిక్ కొలతలు, రాష్ట్ర జల వనరుల వాటా వంటి ప్రాథమిక విషయాలపై బండి సంజయ్ కి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. శుక్రవారం మనకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో ఉన్న నీటి సమస్యల గురించి మాట్లాడే అవగాహన బండి సంజయ్ కి లేదన్నారు, నీటిపై పూర్తిగా అవగాహన ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ తన స్థాయిని మర్చిపోయి మాట్లాడుతున్నారన్నారు. కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు 229 టీఎంసీలు నీటి మాత్రమే అంగీకరించారని దానికి సంబంధించిన సాక్ష్యాలు తన వద్ద ఉన్నాయని బండి సంజయ్ అనడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు, కేంద్ర జనశక్తి కార్యాలయానికి వెళ్తే జీవోకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుస్తుందన్నారు, బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ద్రోహులని, రాజకీయ అజ్ఞానులని విమర్శించారు, రేవంత్ రెడ్డి మాట్లాడిన తదుపరి రోజు బండి సంజయ్ కూడా మాట్లాడుతున్నారని వీరిద్దరూ దొందు దొందేనని అన్నారు, తెలంగాణలో కాంగ్రెస్-బీజేపీ కలిసి చేస్తున్న కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనమే ఈ నిరాదరమైన ఆరోపణలు అన్నారు. నియోజకవర్గం లో పెండింగ్ పనులను పూర్తి చేయని కేంద్రమంత్రి బండి సంజయ్ పాలమూరు ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు, పాళమూరు గురించి అవగాహన లేకుండా మాట్లాడటం కంటే, తన నియోజకవర్గంలోని కల్వల ప్రాజెక్టు, జమ్మికుంటలో చెక్‌డ్యామ్‌ల పేల్చివేత అంశాలపై చర్యలు తీసుకుంటే మంచిదని సూచించారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరిగిన దాడుల విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. ,బండి సంజయ్ ఎంత అసత్య ప్రచారం చేసినా, కేసీఆర్ చరిత్రను, తెలంగాణ గర్వాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణను సర్వనాశనం చేశారని అంటున్న బండి సంజయ్, అదే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వానికి ఎందుకు అనేక జాతీయ అవార్డులు ఇచ్చిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరిత హారం, ఉత్తమ పోలీస్ వ్యవస్థ, టీహబ్, మాతృ ఆరోగ్య సేవలు, స్వచ్ఛ సర్వేక్షణ్, పర్యాటక రంగం వంటి విభాగాల్లో తెలంగాణ రాష్ట్రానికి జాతీయ అవార్డులు లభించాయని గుర్తు చేశారు. మరోసారి కెసిఆర్ పై అనుచిత వాక్యలు చేస్తే ఖబర్దార్ బండి సంజయ్ అని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో శాతరాజు యాదగిరి, మాజీ సర్పంచులు రామంచ గోపాల్ రెడ్డి, రాజు యాదవ్, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.





# శ్రీ దుర్గా దేవాలయంలో అయ్యప్ప స్వామి అష్టాదశ మహా పడిపూజ మహోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల శ్రీ దుర్గా మాత ఆలయంలో పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ బృందం ఆధ్వర్యంలోఅయ్యప్ప అష్టాదశ కలశ మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురు స్వాములు దగ్గులు నరసయ్య, జుంబర్తి రమేష్ పాల్గొని దిశ నిర్దేశం చేయగా, ఈ మహా పడిపూజలో అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు, వార్డు ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూయోధులు వీరులు జన్మించిన ఈ పుణ్య భూమిలో విష వృక్షపు పండుగలు మనకెందుకని పాశ్చాత్య సంస్కృతిని అనుసరించడం మాని విదేశీయుత మోజులో పడకూడదని





వివరించారు.సనాతన ధర్మాన్ని అనుసరించి సరైన మార్గంలో పయనించాలని భారతీయ సంస్కృతిని పరిరక్షి ంచడం మనందరి బాధ్యత అని తెలుపుతున్నామన్నారు. అనంతరం స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మల్యాల సర్పంచ్ జైప్రసాద్ లకు సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

నూతన సర్పంచ్, పాలకవర్గం కృషితో గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. మల్యాల మండల సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన బోట్ల జయ ప్రసాద్ లను శుక్రవారం ఆయన నివాసంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర



కార్యదర్శి శికారి గోపికృష్ణ కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శికారి గోపికృష్ణ మాట్లాడుతూ కోరుట్ల ఆడపడుచు మల్యాల లో సర్పంచ్ గా ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజారిటీ తో విజయం సాధించడం హర్షణీయమని అన్నారు. మహిళలు రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండడం గొప్ప విజయమని కొనియాడారు. బిసి లు అందరు విభిన్న రంగాల్లో తమ నైపుణ్యాలను మెళకువలను చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, మల్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గంగాదర్, కొక్కుల సుధాకర్, వెగ్గారపు అనిల్ కుమార్, బి సి యువజన సంఘం సభ్యులు, యువత పాల్గొన్నారు.

## నేడు పూసుకుంటలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె పర్యటన

**దమ్మపేట రూరల్ డిసెంబర్ 26 (ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## స్నేహితునికి బియ్యం అందజేత

**కొనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



తోటి స్నేహితుని తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి స్నేహితులు చేయూతనందించారు. కొనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన తొట్ల తిరుపతి తండ్రి ఇటీవల మరణించాడు. 2002 2003 పదో తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు కలిసి తిరుపతికి 50 కిలో బియ్యంను అందజేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేయాలి

### అంకితభావంతో విధులు నిర్వహించాలి

### ఏఎస్పీ రిత్విక్ సాయి

**చందుర్తి ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక కృషి చేయాలని, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఏఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో వివిధ



రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. మండల విస్తీర్ణత, గ్రామపంచాయతీలు, ఎక్కువగా నమోదు అయ్యే కేసులు యొక్క గ్రామాల వివరాలను స్థానిక ఎస్ ఐ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ మీద చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు ఇచ్చారు, ఫ్రెండ్లీ పోలీస్ గ్రామాల్లో కలిసిపోవాలని చట్టపరంగా అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేలా చూడాలని, స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరి సమస్యను అడిగి తెలుసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అండగా కేటీఆర్

### ఆరోగ్య బీమా కార్డులతో చల్మెడ భరోసా

### నిమ్మపల్లిలో కేటీఆర్, చల్మెడ చిత్రపటాలకు పాలాభిషేకం

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆటో కార్మికులకు ప్రమాద బీమా కల్పించి కుటుంబాలకు భరోసా కల్పించారని ఆటోకార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో కేటీఆర్, చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు ఫ్లెక్సీలకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొడుతుంటే కార్మికులకు కేటీఆర్ అండగా నిలిచి ప్రమాద బీమా అందించారన్నారు. చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా కార్మికులకు ఆరోగ్య బీమా కార్డులను అందజేస్తూ చల్మెడ రక్షణగా నిలిచిరాని పేర్కొన్నారు. భరోసా కల్పించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, బీఆర్ఎస్ నేతలు ఆరోగ్య బీమా కార్డులను ఆటో కార్మికులకు అందజేశారు. ఇక్కడ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, మాజీ ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, ప్రవీణ్, గ్రామశాఖ అధ్యక్షుడు వెంగలి తిరుపతిగౌడ్, సీనియర్ నేత గోగు ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## ఎన్ఎస్ఎస్ శీతకాల శిబిరం చివరి రోజు బ్లడ్ టెస్టింగ్ క్యాంపు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

పట్టణాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఒక గ్రామానికి వెళ్లి క్యాంపు నిర్వహించడం సంతోషకరమని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ క్యాంపు విశేష






స్పందన లభించిందని, అందులో భాగంగానే చివరి రోజు గ్రామంలో బ్లడ్ టెస్టింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు అనుసరించవల్సిన వ్యూహాలను విద్యార్థులకు వివరించారు. రాష్ట్ర పోలీస్ శాఖ పటిష్టంగా నిర్వహిస్తున్న షీటీమ్స్ ప్రాముఖ్యత వాటిని విద్యార్థినీలు ఎవిధంగా ఉపయోగించుకోవాలో.. పలు విషయాల గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్, రిటైర్డ్ జిల్లా పంచాయితీ ఆఫీసర్ హనుకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి పలు సూచనలు చేసారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని విధాల సహకరించిన గ్రామ సర్పంచ్, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. అనంతరం బ్లడ్ టెస్టింగ్ క్యాంపు కార్యక్రమాన్ని ఏసిపి మాధవి, శాతవాహన యూనివర్సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## వంగవీటికి మున్నూరుకాపు సంఘం ఘన నివాళి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మ సేవా సదన్ వ ద్ధాశ్రమంలో వంగవీటి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆశ్రమంలో వద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈక్రమంలో కులమతాలకు అతీతంగా పేద ప్రజలకు వంగవీటి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, కట్టా శ్రీనివాసరావు, తాడేపల్లి రవి, బండారు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ నరాల శ్రీనివాసరావు, మద్దాల నాగేశ్వరరావు, చిన్నంశెట్టి సుబ్బారావు, బండి సురేష్, కోరసిక రామక ష్ణ, రాంబాబు, పసుపులేటి ఫణీంద్ర, తిరునాటి సంజరు, వనమాల గోపాలక ష్ణ, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి..షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**-పేదింటి ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ సర్కార్**

**-పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను జూలపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.24 లక్షల 02 వేల 784 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.వనజ,



పలు గ్రామాల సర్పంచ్ లు,పాటకుల అనూష,పుల్లూరి ప్రశాంతి,దండే వెంకటేశ్వర్లు,నాంపెల్లి సంపత్ కుమార్,తొగరు శ్రీనివాస్,మచ్చ యాదగిరి,ఉప సర్పంచులు తొంటి మధుకర్,కొప్పుల మహేష్,నాయకులు పుల్లూరి వేణుగోపాలరావు,దారబోయిన నర్సింగ్ యాదవ్,లోక జలపతి రెడ్డి,కొమ్మ పోశాలు,బండి స్వామి,వార్డు సభ్యులు, లబ్ధిదారులు,మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 90 లక్షలతో తారు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్-ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్, కొదురుపాక సమ్మక్క సారలమ్మ గుట్ట వద్దకు డిఎంఎఫ్టి నిధులు 90 లక్షలు మంజూరు కాగా శుక్రవారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తారు రోడ్డు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేపట్టానని సమ్మక్క సారలమ్మ జాతర వరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను ఆదేశించారు. తారు రోడ్డుపై రైతులు తమ ట్రాక్టర్లను కేజీ వీల్స్ తో రోడ్లపైకి వస్తే రోడ్లు చెడిపోతాయని రోడ్లపైకి కేజీవీల్స్ లను ఎవరు తేవద్దని ఎమ్మెల్యే సూచించారు. ట్రాక్టర్ అసోసియేషన్ వారితో సమావేశం ఏర్పరిచి కేజీ వీల్స్ ను రోడ్లపైకి రాకుండా ఎస్సై సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో వరి కోశాక కొయ్యల్ని కాల్చవద్దని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించి ప్రతి ఒక్కరు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయిల్ ఫామ్ తో అధిక దిగుబడి వస్తుందని రైతులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సర్పంచ్ గుడుగుల సతీష్, కొదురుపాక సర్పంచ్ సటు ఉత్తమ కుమారి, మాజీ ఎంపీటీసీ మండల రమేష్, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, చిలుక సతీష్, దేవేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# జిఎం దంపతులకు సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:**



ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావులను సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 2 ప్రాజెక్ట్ గని ఆవరణలో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఇన్చార్జ్ మేనేజర్ సంపత్, పిట్ సెక్రెటరీలు సురేష్, రామిల్ల మనోహర్, లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచంద్ర రావుతోపాటు పాల్గొన్నారు.

# వికెపి మైన్‌లో జిఎం తనిఖీ

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని జిఎం బి.వెంకటయ్య శుక్రవారం తనిఖీ చేశారు. గనిలోని సిఎం సెక్షన్, ప్రొడక్షన్, సేఫ్టీని శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి పలు సూచనలు చేశారు. ఉత్పత్తి వ్యయం తగ్గిస్తూ పూర్తి పనిగంటలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, గని ఏజెంట్ నెహ్రూ, గని మేనేజర్ రవికిరణ్, గ్రూప్ ఇంజనీర్ వికె రెడ్డి, సర్వేయర్ రహమతుల్లా తదితరులున్నారు.



# గోపా స్వర్ణోత్సవాలకు పెద్దపల్లి జిల్లా నుంచి భారీ హాజరు

**గోదావరిఖని , ప్రభాతవార్త:**



గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ (గోపా) 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు శనివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుంచి, ముఖ్యంగా గోదావరిఖని ప్రాంతం నుంచి గోపా సభ్యులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివెళ్లి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ స్వర్ణోత్సవ సభకు గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి మాజీ అధ్యక్షుడు కంకమామిడి స్వామి గౌడ్, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదా గౌడ్ పాల్గొని ప్రసంగించారు. గౌడుల ఐక్యత, సామాజిక ప్రగతి, వృత్తిపరమైన అభివృద్ధి దిశగా గోపా చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. సమిష్టి ప్రయత్నాలతో విద్య, ఉపాధి, రాజకీయంగా మరింత బలపడాల్సిన అవసరాన్ని వారు నొక్కిచెప్పారు.ఈ కార్యక్రమంలో గోపా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మండ రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్, కోశాధికారి కొక్కిస దేవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదర్ల కొమరయ్య గౌడ్, ముక్క రాజయ్య గౌడ్, నాగభూషణం గౌడ్, ప్రశాంత్ గౌడ్, బొమ్మ ఎల్లయ్య గౌడ్, జగదీశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు, ప్రసంగాలు గౌడ సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపాయని పాల్గొన్న ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా గోపా వేదికగా సమాజాభివృద్ధికి కృషి కొనసాగుతుందని వారు

# పెద్దపల్లి వార్త



# జీవన రేఖ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు హాస్పిటల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో అందరికీ అందుబాటులో వైద్యమును తీసుకురావడం చాలా గొప్ప విషయమని యజమానిని అభినందించారు.అనంతరం హాస్పిటల్ అధినేత దాడి నరేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పేద ప్రజలకు తక్కువ ఫీజు తో వైద్యం అందించడం మా లక్ష్యం అని తెలిపారు.అలాగే ల్యాబ్ సౌకర్యం కల్పించడం, 24 గంటలపాటు వైద్యుడు అందుబాటులో ఉంటారని కావున మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శశి ప్రీతం,జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూష,దండే వెంకటేశ్వర్లు,పుల్లూరి ప్రశాంతి వేణుగోపాలరావు,తొగరు శ్రీనివాస్,తొంటి మధుకర్, నాయకులు కొమ్మ పోశాలు,దారబోయిన నర్సింగ్ యాదవ్,అమరగాని ప్రదీప్, కందుకూరి అంజయ్య,లోక జలపతి రెడ్డి,ఆర్ఎంపీలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**రామగిరి, ప్రభాతవార్త:**




రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మొగిలి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు తమ సహకారంతో బాధిత కుటుంబానికి శుక్రవారం రూ.6వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, సభ్యులు అసం తిరుపతి, గొట్టిముక్కల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# లద్నాపూర్ సర్పంచ్‌కు సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావును ఐఎన్‌టియుసి ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఓసిపి 2 ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లంకి రామారావు, బత్తుల రమేష్, మేకల మారుతి యాదవ్, ఉయ్యాల కుమార్, సందెల కుమార్, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# వింత వ్యాధితో వీధుల్లో కుక్కల విహారం

### -ప్రజల్లో భయాందోళనలు

### -బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు జిట్ట కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:





చొప్పదండి పట్టణం లోని పలు ప్రాంతాల్లో వింత వ్యాధితో బాధపడు తున్న వీధి కుక్కలు స్వేచ్ఛగా తిరగడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది అని బిజెపి పట్టణ శాఖ ఉపాధ్యక్షులు జిట్ట కుమార్ తెలిపారు. కొన్ని కుక్కలు తీవ్రమైన చర్మ వ్యాధులు, గాయాలతో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్లపై బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది అని అన్నారు. వ్యాధిగ్రస్త కుక్కల వల్ల ఆ అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి వెటర్నరీ విభాగంతో సమన్వయం చేసుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాధిగ్రస్త కుక్కలను గుర్తించి పట్టుకొని చికిత్స అందించడంతో పాటు, వ్యాధి మరింత వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల భద్రతతో పాటు మూగజీవుల సంరక్షణ కూడా మున్సిపాలిటీ బాధ్యతేనని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు .

# సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్లు సమాజ మార్గదర్శకులు

### -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్.సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హరి అశోక్ కుమార్ కోరిన సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు,కే.సత్యన్నారాయణ, వి.ప్రకాశ్ రావు,ఎస్.తిరుపతి, ఎమ్.డి.యాకూబ్,మానాల కిషన్,కట్ట గంగాధర్, కందుకూరి సత్యనారాయణ,ఎమ్.డి.ఏఖ్బాల్,సయ్యద్ యూసుఫ్, బి.రాజేశ్వర్, నాయిని సంజీవ రావు, విఠల్,వబ్బా శివానందం, జిల్లా,డివిజన్ల,మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన చిందు కళాకారుడు గజ్జెల నగదరయ్య అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆయనవారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, కట్టేకోల శ్రీనివాస్, గుర్రం వేణు, చీకటి స్వామి గౌడ్, గజ్జెల లక్షి మనరసయ్య, గజ్జెల మురళి, గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నూతన సర్పంచులకు సన్మానాలు

### -కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



నూతనంగా గెలుపొందిన సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమాలను డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు పరిధి సర్పంచులకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు కరీంనగర్ నగరంలోని పద్మ నగర్ లోని ఇందిరా భవన్లో సర్పంచులకు సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తారని దీనికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరవుతారని తెలిపారు సంబంధిత ఎమ్మెల్యేలు కూడా పాల్గొంటారని తెలిపారు నూతనంగా ఎన్నికైన సర్పంచులందరూ పాల్గొని సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# విద్యావేత్త సుధాకర్ రావు మృతి పట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిగ్భ్రాంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యావేత్త, పారిశ్రామికవేత్త,సామాజికవేత్త కాసుగంటి సుధాకర్ రావు(80) మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ విద్యావేత్త, పారిశ్రామికవేత్త,సామాజికవేత్త కాసుగంటి సుధాకర్ రావు(80) మృతిభారతీయ నాగరికత విద్యా సమితి అధ్యక్షులు కాసుగంటి సుధాకర్ రావు(80) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ, గురువారం రాత్రి హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మృతి చెందారువిద్యావేత్తగా, సామాజిక వేత్తగానే కాకుండా, పారిశ్రామికవేత్తగా జగిత్యాల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేరొందారు.జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ తో పాటు శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాల పేరిట గ్రామీణ ప్రాంత విద్యార్థులకు , గోదావరి వ్యాలీ ఇండస్ట్రీస్ స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఆపన్న హస్తము అందించడంతో పాటుగా వ్యవసాయదారులకు ఆధునిక పనిముట్లు తయారు చేయించడంతో వ్యవసాయదారులకు దగ్గరి బంధువయ్యారు.అంతేకాకుండా సమాజ సేవలో ముందుండి, జగిత్యాలలో రోటరీ క్లబ్ ను ప్రారంభించి, తద్వారా ఎన్నో సేవలు అందించి, సామాజికవేత్తగా సమాజంలో ముందున్నారు.ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందజేశారు.విద్యావేత్తగానే కాకుండా సామాజిక సేవా భావంతో స్వచ్ఛందంగా సేవలందించి, వ్యవసాయదారుల బంధువుగా నిలిచిన కాసుగంటి సుధాకర్ రావు మృతి పట్ల జగిత్యాల రోటరీ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే డా .ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, ఏ వి ఎవిఎల్ ఎన్ చారి, ఎన్.రాజు, టి వి సూర్యం, కొత్త ప్రతాప్, త్రివేణి సాగర్, ఎన్నాకుల అశోక్ తదితరులు మరియు భారతీయ నాగరిక విద్యాసమితి అధ్యాపక బృందం తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

చొప్పదండి వార్త

# కొండగట్టు ఘాట్ రోడ్డుపై ఆటో బోల్తా

### -నలుగురు భక్తులకు తీవ్రగాయాలు

### -తప్పిన పెను ప్రమాదం

మల్యాల , ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఘాట్ రోడ్డుపై శుక్రవారం ఉదయం ఆటో బోల్తా పడిన సంఘటనలో నలుగురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు, గోదావరిఖని గౌతమ్ నగర్ కు చెందిన కుటుంబం దైవ దర్శనానికి తమ ఆటోలో (టిఎస్ 22, టి 498) లో కొండగట్టు చేరుకొని, దైవదర్శనం ముగించుకొని ఇంటికి బయలుదేరిన సమయంలో ఘాట్ రోడ్డు దిగుతున్న క్రమంలో ఆటో బ్రేకులు ఫెయిల్ కావడం వల్ల దిగుఘాట్ రోడ్డు చివరి మూలమలుపు వద్ద పల్టీలు కొట్టి గతంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన రక్షణ గోడ వద్ద నిలిచిపోయింది, రక్షణ గోడ తాకి ఆటో ఆగిపోవడం వల్ల పక్కనే ఉన్న లోయ నుండి పెను ప్రమాదం తప్పింది, కాగా ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న స్థానికులు కోల రాజేశం , పంజాలమల్లేశం, డిష్ శ్రీనివాస్, గుర్రం మల్లేశం, ఒ ల్లాల మహేష్ లు ప్రమాదంలో గాయపడ్డ నలుగురు భక్తులను 108 కు సమాచారం అందించి అంబులెన్స్లో తరలించారు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సాయిబాబా మందిరంలో అయ్యప్ప పడిపూజ

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని సాయిబాబా మందిరంలోగుర్రం వంశీధర్ రెడ్డిగీత, దీపుధర్ రెడ్డిసునీత దంపతులు సాయిబాబా మందిరంలో అయ్యప్ప పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గురుస్వామి గొల్లపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ పూజారి శ్యాంకుమార్ పడిపూజా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్ గుర్రం నీరజ భూమా రెడ్డి, మాజీ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి సాంబయ్య, ,దండె లింగన్న, దూస రాము శ్రవణ్ గురుస్వామి ని సన్మానించారు. ఆలయ ట్రస్టు కమిటీ సభ్యుల దంపతులు దండె లింగన్న,లావణ్య, దూస రాములావణ్య, కటకం మహేష్రమాదేవి దూస లక్ష్మి నర్సయ్యశారద, కొత్తపెల్లి లక్ష్మణ్విజయలక్ష్మి, కొల్లూరి ఆనందం, తాటిపెల్లి అంజయ్య, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి,అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజా కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య,గుర్రం నీరజారెడ్డి, మంచికట్ల విఠల్ నలుమాచు రామక్రిష్ణ, గుర్రం రవిందర్ రెడ్డి, తొడుపునూరి లక్ష్మయ్య, బ్రాహ్మణపెల్లి నాగరాజు, తాటికొండ మారుతీ, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో అపచారం

## టీ షర్ట్ ధరించి స్వామి వారికి నివేదన చేస్తున్న వంట పరిచారకుడు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ రాజన్న ఆలయంలో నిబంధనలకు విరుద్ధంగా నివేదన వండి స్వామివారికి సమర్పించడంపై భక్తుల ఆగ్రహం వ్యక్తమవుతోంది. షర్ట్, బనియన్‌తో అమ్మవారికి నివేదన చేసిన వంట పరిచారకుడిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాజన్న ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో పాత పీఆర్ఓ. కార్యాలయంలోని నివేదన శాలలో ప్రసాదాలు తయారు చేస్తూ మూలవిరాట్టు కు నివేదన సమర్పిస్తున్నారు.అయితే విధిగా నిబంధనల ప్రకారము వంట చేసే పరిచారకుడు దోతి కండువా ధరించి నియమనిష్టలతో స్వామివారికి నివేదన తయారు చేయాల్సి ఉంటుంది. కాగా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వంట పరిచారకుడు టీ షర్ట్ ధరించి స్వామివారి నివేదన తయారు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనూ కొందరు వంట పరిచారకులు నియమ నిబంధనలు పాటించని ఘటనలు చోటు చేసుకు న్నాయి. రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా తాత్కాలికంగా పిఆర్ఓ కార్యాలయం వద్ద నివేదన తయారు చేస్తుండగా వారిపై అధికారుల పర్య వేక్షణ లేదు. ఇప్పటికైనా స్వామివారికి నియమనిష్టలతో నివేదన తయారు చేయాలని సంఘటనకు బాధ్యుడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన రుద్రవరం ఉప సర్పంచ్

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ ఉపసర్పంచ్ బెజగం మహేష్, 10 వ వార్డు సభ్యుడు బాణాల రాజులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీని వీడి ..బిఆర్ఎస్ పార్టీలోకి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన రుద్రవరం ఉప సర్పంచ్ బెజగం మహేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అభివృద్ధి కేవలం కేసీఆర్ తోనే సాధ్యమని, అలాగే వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి చల్మెడ తోనే జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, వార్డు సభ్యులు అలిపిరి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు హరికృష్ణ, సీనియర్ నాయకులు కట్ట తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం హన్మంతరెడ్డి తండ్రి దారం గంగరాజిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి భౌతికాయానికి నివాళుఅర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ప్రభుత్వ విప్ వెంట గ్రామ సర్పంచి దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ నాయకులు నారాయణరెడ్డి, సంతపురి బాలు, సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల, బండపల్లి గ్రామాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం కుంకుమ పూజలను నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 16 నుండి జనవరి 14 వరకు ఆలయంలో ప్రతిరోజు తెల్లవారు జామున గోదాదేవి అమ్మవారికి ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చార్యులు, కొడమగుళ్ల శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో మహాగణంగా తిరుప్పావై ప్రవచనం, కుంకుమ పూజ నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 30 మంగళవారం రోజున ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉదయం 5 గంటల నుండి ఉత్తరధార దర్శనం భక్తులకు నిర్వహించడం జరుగుతుందని,14 జనవరి 2026న ఆలయంలో శ్రీ గోదా రంగనాదుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా నూతన జీవో

- ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి
- టియూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా

వేములవాడ, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని టియూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజెహెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న తలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వేములవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన జీవో ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం అనుసరించినట్లయితే సహించేది లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారని అన్నారు. మెజారిటీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటేదారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించని యెడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, అబ్దుల్ జబ్బర్, దెబ్బేటి ప్రవీణ్, చేకుర్తి నవీన్‌లు పాల్గొన్నారు.




# వేములవాడ జన కళ సంస్థ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:





వేములవాడ జనకళ సంస్థ స్థాపించి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పలు రంగాలలో సేవలు అందించిన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు జువ్వాజి అంజయ్య మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం జనకళ సంస్థను ప్రారంభించి పలు కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. కళా రంగంలో తాము చేసిన సేవలకు జర్నలిస్టులతో పాటు పలువురు సహకారం అందించి ప్రోత్సహించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలాస నరేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య నాయకులు నామాల పోశెట్టి మాజీ కౌన్సిలర్ మారం కుమార్ సీనియర్ జర్నలిస్టులు రేగుల దేవేందర్ పంపరి శంకర్ కొక్కుల శ్రీనివాస్ కొలిపాక నరసయ్య అగ్రహారం దేవస్థానం ఈవో నాగారం శ్రీనివాస్, బుట్టం దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో వేములవాడ పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చీకోటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మాతృశ్రీ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉచిత కంటి చికిత్సతో పాటు కంటి ఆపరేషన్ కూడా ఉచితంగానే నిర్వహిస్తామని తెలిపారు.చికిత్స అనంతరం అవసరం ఉన్నవారికి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కటకం శ్రీనివాస్, బచ్చు వంశీకృష్ణ, మారం కుమార్, కస్తూరి శ్రీనివాస్, తోట నరసయ్య,కొక్కుల బాలకృష్ణ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# రాజన్న, భీమన్న క్షేత్రం భక్తజన సంద్రం

- స్వామివారిని దర్శించుకున్న 70వేల మంది భక్తులు
- సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో పెరిగిన భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయం రాజన్న భీమన్న క్షేత్రం శుక్రవారం భక్తజన సంద్రంగా మారింది. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. దాదాపు 70వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# మతి భ్రమించి మంత్రిపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శలు

**-కమిషన్‌కు కక్కుర్తి పడి నాసిరకం పనులు**

**-కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు**

**చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

ముత్తారం, ప్రభాతవార్త:



మంథనిలో జరుగుతున్న అభివృద్ధితో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు మతిభ్రమించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండల ంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రిపై మాజీ ఎమ్మెల్యే మధూకర్ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. గత బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన చెక్ డ్యాములను పుట్ట మధూకర్ అనుచరులే పేల్చివేసినట్లు తమకు అనుమానం ఉందని ఆరోపించారు. బిఆర్ఎస్ హయాంలో కమిషన్ల కోసం నాణ్యత లేని చెక్ డ్యాములు కట్టి ప్రభుత్వాన్ని వేలాది కోట్ల రూపాయలు నష్టానికి గురి చేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందు మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాదన్నారు. ప్రజలన్ని గమనిస్తూనే ఉన్నారని, ఇప్పటి ఒకసారి తగిన బుద్ధి చెప్పారని, మళ్లీ ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, సర్పంచులు బియ్యాన్ని శివకుమార్, పెగడ తిరుమల కుమార్, రాపెల్లి రాజయ్య, చొప్పరి సంపత్, మాజీ సర్పంచ్ రజిత రఫీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుచ్చం రావు, నాయకులు డాక్టర్ చారి, శంకర్, వెల్మ రెడ్డి సంజీవరెడ్డి, కో విజయ్, మల్యాల బాలు, చిందం సదానందం, కుక్కల చంద్రమౌళి, ఎడవేన సంపత్ తదితరులున్నారు.

# మంథని సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**-మంత్రి శ్రీధర్‌బాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం**

ముత్తారం, ప్రభాతవార్త:

మంథని నియోజక వర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం పోతారంలో మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి గ్రామస్తులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పోతారం చెరువు కట్ట మీదుగా హరిపురంకు రోడ్డు నిర్మాణం కోసం మంతి శ్రీధర్‌బాబు 2కోట్ల నిధులను మంజూరు చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దొడ్డ బాలాజీ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మంత్రి శ్రీధర్‌బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని, దీన్ని జీర్ణించుకోలేక కొంత మంది మంత్రిపై అసత్యపు



ఆరోపణలు, విమర్శలకు దిగుతున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తుల పక్షాన మంత్రికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ శాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, మాజీ ఎంపిటిసిలు బండ సమ్మయ్య, నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు చెల్కల జితేందర్, బత్తుల రాజయ్య, కోటగిరి శ్రీశైలం, సంగెం వెంకట్రాజం, మేకల ఓదెలు, వార్డు సభ్యులు చింతల అనిల్, చెలుకల రమ, గడ్డం సరిత, ఇట్ట రమేష్ తదితరులున్నారు.

# కరాటే అసోసియేషన్‌కు కొత్త కార్యవర్గం

**ప్రధాన కార్యదర్శిగా కోల్ బెల్ట్ కి చెందిన మల్యాల రామస్వామి**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ స్పోర్ట్స్ కరాటే దో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ సభ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సభను నడిపించారు. సమావేశంలో అసోసియేషన్ నిర్వహణను మరింత బలోపేతం చేయడంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ స్పోర్ట్స్ కరాటే దో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా షిహాన్ మాల్యాల రామస్వామిని, ఖజానాదారుగా మల్లికార్జున గౌడ్‌ను నియమిస్తూ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వారిపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర స్థాయి శైలి ప్రధానులు హాజరయ్యారు. జిల్లాల ప్రతినిధులు మాల్యాల రామస్వామి, మల్లికార్జున గౌడ్‌లను ప్రత్యేకంగా అభినందించి, అసోసియేషన్ అభివృద్ధికి వారి సేవలు కీలకంగా నిలవాలని ఆకాంక్షించారు. సమావేశంలో మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణపై పలు సూచనలు చేశారు. కరాటే క్రీడను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపచేయడమే కాకుండా, గ్రామీణ స్థాయిలో కూడా క్రీడాకారులను గుర్తించి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యువతను క్రీడల వైపు ఆకర్షించడం, ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావచ్చని చెప్పారు. క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ, పోటీల్లో పాల్గొనే అవకాశాలు, క్రమం తప్పని పోటీలు నిర్వహించడం ద్వారా కరాటే క్రీడను మరింత ప్రజాదరణ పొందేలా చేయాలని సమావేశం నిర్ణయించింది. కొత్త కార్యవర్గంతో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే దో అసోసియేషన్ మరింత బలంగా ముందుకు సాగుతుందని పాల్గొన్న సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట -ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాకై ఏర్పాటు చేసిన నూతన అర్బన్ ట్రాన్స్ఫార్మర్ శుక్రవారం ప్రారంభించారు. రూ. 3.50 వేలతో అర్బన్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. అర్బన్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో 24 గంటల విద్యుత్ సౌకర్యం ఉండి మిషన్ భగీరథ నీటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సరఫరా జరిగే అవకాశాలు ఉన్నట్లు సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు అన్నారు. కార్యక్రమంలో మాజీ కేడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్రావు, గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, రాజేశ్వరరావు నగర్ కాలనీ సర్పంచ్ పిట్ల బాబు, కోసం అర్బన్ నూతన ట్రాన్స్ఫారం ప్రారంభించిన సెస్ డైరెక్టర్ నారాయణరావు కొండూరు రవీందర్రావు గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల సర్పంచులు పిట్ల బాబు, ఉప సర్పంచులు కాపరవేణి భాస్కర్, గొల్లెని



నరసింహులు, వార్డు సభ్యులు జెల్ల శంకర్, రాజలింగు, శీను, జజ్జరి అంజయ్య, బెజగం రాములు, కాశవేణి దేవయ్య లతోపాటు నాయకులు రామచంద్రం, రాజేష్, సంతోష్, నరేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

మంథని వార్త

# కరపత్రాల విడుదల

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

భక్త మార్కండేయ మాల ధారణ దీక్షల గురు స్వామి పద్మ కుల రత్న చిలుక నరసప్ప పద్మశాలి ఆధ్వర్యంలో మార్కండేయ దీక్షల కరపత్రాలు శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మలధారణ దీక్షలకి పురుషులు అన్ని వర్గాల ప్రజలు ఆచరించవచ్చు దీక్షల వలన గ్రహ బాధలు దోషాలు తొలగిపోవును శుభాలు కలుగును వివాహ ఉద్యోగుల వ్యాపారుల అభివృద్ధి జరుగును 1.1.2026 నుండి అర్థ మండల దీక్షలు మార్కండేయ స్వామి జన్మదినం వరకు 21.1.2026 జరుగును అని గురు స్వామి చిలుక నరసప్ప తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బనిరాజమల్లు పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు గోలి సుధాకర్ ఆడెపు రాజు చీరాల శంకర్ ఉపాధ్యక్షులు ఒడ్నాల రాజన్న. ఆడెపు శ్రీనివాస్ గోలి రంగయ్య ఒన్నాల రమేష్. యువజన సంఘం అధ్యక్షులు బైరి కుమార్ గోలి కేశవులు గోలిశ్రీకాంత, లక్ష్మీనారాయణ.శ్రీరంగం.హరికృష్ణ. కర్నె శంకర్ దాసరి శ్రీనివాసజడల రాజు నూతి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:





హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని పలువురు నాయకులు అన్నారు. సిపిఐ 101వ వార్షికోత్సవ వేడుకలను కమాన్‌పూర్ మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ సహకార కార్యదర్శి శ్యాంసన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కొండ్ర సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి కందుకూరు రాజరత్నం మాట్లాడుతూ సింగరేణి సహా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కార్మిక ఉద్యమాల ముందున్న ప్రధాన బాధ్యత అని, కార్మికుల హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఐక్య పోరాటాలు మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంధం సాంబశివరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, నాయకులు పెరిక మొగిలి, సెగ్గం శంకర్, మహేందర్, వెంకటేష్ ,చొప్పరి శంకర్, పిడుగు రమేష్, సాగె కృష్ణ , శ్రీనివాస్, రాయమల్లు, రహీం, మల్లేష్, సురేష్ తదితరులున్నారు.

# అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున కోనరావుపేట 7వ వార్డు మెంబర్ దాడి కుమార్ ఆధ్వర్యంలో అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, యూత్ కాంగ్రెస్ జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అమరగాని సాయి గౌడ్,చింతమల్ల బాబు,పాతకుల అశోక్,మల్లారపు రవి,మోహనయ్య తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజంపై 'మోడీ' గొడ్డలిపెట్టు

**లేబర్ కోడ్‌లతో పత్రికా స్వేచ్ఛకు మంగళం**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

**డా.మార్షల్ దుర్గం నగేష్ ధ్వజం**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లు దేశంలో స్వతంత్ర జర్నలిజం మీద తీవ్రమైన దెబ్బతీశాయని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న మీడియా రంగం, ఈ కొత్త చట్టాలతో మరింత ఆగాధంలోకి నెట్టబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల భద్రతకు అడ్డుగా ఉండే వేతన బోర్డులు, వర్కింగ్ జర్నలిస్టు చట్టాలు రద్దు చేయడం కేవలం వేతన సమస్య కాదు, పత్రికా స్వేచ్ఛకు గట్టి ముప్పు అని నగేష్ పేర్కొన్నారు. గతంలో వేతన బోర్డులు జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టులు తమ సమస్యలపై జాతీయ స్థాయిలో ప్రతిపాదనలు ఉంచే అవకాశం కల్పించేవని, పత్రికల ఆదాయం, సర్క్యులేషన్ ఆధారంగా వేతనాలను నిర్ణయించే వ్యవస్థ ఉండేదని ఆయన గుర్తు చేశారు.మోడీ ప్రభుత్వం ఈ భద్రతను పూర్తిగా తొలగించి, జర్నలిస్టులను యాజమాన్యాల దయాదాక్షి ణ్యాలకు అప్పగించింది. 1955 వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని నీరుగార్చి వారిని సాధారణ 'వర్కర్' కేటగిరీలోకి మార్చడం దారుణం. ఇది కేవలం వేతనాల సమస్య మాత్రమే కాదు, పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అని నగేష్ వ్యాఖ్యానించారు. పత్రికా యాజమాన్యాలు ఫేక్ కంపెనీలను సృష్టించి సిబ్బందిని మోసం చేస్తున్నా, కొత్త కోడ్‌లతో ప్రభుత్వం యాజమాన్యాలకు పూర్తి హక్కులు ఇచ్చిందని నగేష్ విమర్శించారు. ఎడిటర్లను కూడా సామాన్య కార్మికుల మాదిరి ఒక నెల నోటీసుతో తొలగించే అవకాశం కల్పించడం, 300 మందికి తక్కువ సిబ్బందిని రక్షణ లేకుండా చేయడం, గ్రాట్యుటీ నిబంధనలను కఠినతరం చేయడం ఇవన్నీ జర్నలిస్టులను బలిపశువులుగా మారుస్తున్నాయని ఆయన అన్నారు.2014-2019 మధ్య మీడియా కార్పొరేటీకరణ వేగంగా జరిగి, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే సీనియర్ జర్నలిస్టులపై హత్యలు దాడులు జరుగుతున్నాయని అన్నారు, స్వతంత్ర జర్నలిస్టులు భౌతిక దాడుల నుంచి కూడా రక్షణ లేకుండా పోయారని నగేష్ తెలిపారు.అంతేకాక, జర్నలిస్టులు ప్రజలకు సమాచారం అందించే స్వేచ్ఛా వాహకులు అని, వారిని బలహీనపరచడం అంటే ప్రజల హక్కులపై నేరుగా దాడి చేయడమేనని దుర్గం నగేష్ హెచ్చరించారు.

---

## తంగళ్ళపల్లిలో సిపిఐ పార్టీ
## శత జయంతి ఉత్సవాలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు పార్టీ జెండాను ఆవిష్కరించి,సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు సోమ నాగ రాజు మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్లో సిపిఐ పార్టీ ఆవిర్భవించిందన్నారు. పార్టీ ఆవిర్భావం తర్వాత రైతులు,మహిళల, కార్మికుల సమస్యల పైనే కాకుండా అనేక నిర్బంధాల మధ్యన అనేకమంది త్యాగాలతో పార్టీ నిర్మాణం కొనసాగిందని అన్నారు.ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలో రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి అనేకమంది అమరులు అయ్యారు అని అన్నారూ.వేల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోమ నాగరాజు,ఎనగందుల రాజు,మండల నాయకుడు బాచుపల్లి శంకర్,శ్రీనివాస్,రాజు,కొమురయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో
## కుంకుమార్చన


సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



సిరిసిల్ల వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆండాళ్ అమ్మకు ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా దేవనాథ జీయర్ స్వామి ఆండాళ్ తల్లి తల్లి వైభవాన్ని ప్రవచనం ద్వారా తెలిపారు . ఈ కార్యక్రమంలో అర్చకులు సందుగుల వేణుమాధవ్, నమిలికొండ జయవర్ధన్, కార్యక్రమ నిర్వాహకులు వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, చీఫ్ కోఆర్డినేటర్ నాయిని మంగ , మహిళా ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్ అంజనాదేవి, యువ వికాస్ కోఆర్డినేటర్ పెద్ది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సంతోష్, మరిపెల్లి విట్టల్ రాపల్లి రాజేందర్, ఆలయ ఈ వో మారుతి, సిబ్బంది పీసరి రవీందర్, సత్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాన్ని
## సందర్శించిన దేవానంద జీయర్ స్వామి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని శ్రీ శ్రీ దేవానంద జీయర్ స్వామి సందర్శించారు.ఈ సందర్భంగా దేవానంద స్వామి మాట్లాడుతూ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ ఆలయ పునర్నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీ రాజం,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,మాజీ సర్పంచులు అంకారపు అనిత రవీందర్,వార్డు సభ్యులు గజబింకార్ సంతోష్,నిర్మాణ కమిటీ సభ్యులు రాపల్లి ఆనందం, ఎడమల హనుమంత రెడ్డి,సామల రమేష్,బండి చైతన్య,ఆసాని జనార్దన్ రెడ్డి,రెడ్డి రాజశేఖర్, చొప్పదండి ప్రసాద్,ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ పూజారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగల్లపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామ సర్పంచ్ గంధం శ్రీనివాస్, వార్డు సభ్యులు పత్యం శేఖర్,గంధం రాజు,గంధం యాదగిరి,సత్యపాల్ లు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో నామాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోనీ,గ్రామ శాఖ అధ్యక్షులు దాకూరి మాధవ్ రెడ్డి,గుగ్గిళ్ళ శ్రీకాంత్, బైరేనేని రాము,సత్తు శ్రీనివాస్ రెడ్డి,మాధవ రెడ్డి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నృసింహస్వామి దేవస్థాన
## ఆదాయం రూ.2.37 లక్షలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి శుక్రవారం రూ.237577 ఆదాయం సమకూరినట్టు దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు. టికెట్ల ద్వారా రూ.109664, ప్రసాదాల ద్వారా రూ.106200,అన్నదానం ద్వారా రూ.21713 ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు.

# ధర్మపురి వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సిరికొండ సర్పంచ్

బుగ్గారం ప్రభాతవార్త:






బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఇండిపెండెంట్ సర్పంచ్ ధర్మరాజు శుక్రవారం రోజున సిరికొండ గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పార్టీకండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల నమ్మకంతో గెలిచిన సర్పంచ్ ధర్మరాజు కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షణీయమని అన్నారు. సిరికొండ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన
## మాల మహానాడు నాయకులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లంతకుంట గ్రామ నూతన సర్పంచ్ గా మామిడి రాజును మాల మహానాడు రాష్ట్ర నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మరియు మండల మాల మహానాడు నాయకులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయములో రాజుతో పాటు రేపాక ఉపసర్పంచ్ కోదాని మహేష్,ముస్కాన్ పేట్ ఉపసర్పంచ్ దాసరి లావణ్య శ్రీనివాస్ లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోమాల మహానాడు రాష్ట్ర నాయకులు దామెర సత్యం,అధ్యక్షులు నీరటి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి గూడ బాబు,నీరటి కిరణ్ కుమార్,దామెర నర్సయ్య,సొల్లు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే కరీంనగర్ ముందుండాలి

▪రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం.
▪క్రీడాకారులు ఉమ్మడి జిల్లాకు పేరుతేవాలి.
▪కాకా స్మారక టోర్నీ గ్రామీణ క్రీడాకారులకు వరం
▪నాన్న గారి ఆశయం ఎంతో గొప్పది
▪మంత్రి వివేక్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:










హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జీ వెంకటస్వామి స్మారక తెలంగాణ అంతర్ జిల్లా టీ-20 లీగ్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముందుండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ క్రీడాకారులతో అన్నారు. కరీంనగర్లోని అలుగునూర్ లో గల వెలిచాల జగపతిరావు మెమోరియల్ క్రికెట్ స్టేడియంలో కాకా వెంకటస్వామి తెలంగాణ అంతర్ జిల్లా టీ-20 లీగ్ ఫైనల్ మ్యాచ్ శుక్రవారం జరగ్గా.. ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం, వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ముందుగా కాకా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మూడు రోజుల క్రితం మహబూబ్నగర్ లో లీగ్ ప్రారంభమైందన్నారు. విశాఖ ఇండస్ట్రీ స్పాన్సర్గా ఈ క్రికెట్ లీగ్ జరుగుతోందనీ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఇది ఎంతోమంచి అవకాశమని పేర్కొన్నారు. ఉప్పల్లో వివేక్ వెంకట్ స్వామి క్రికెట్ స్టేడియానికి అంకురార్పణ చేసిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన.. గతంలో మన రాష్ట్రం నుంచి హర్షద్ అయూబ్, శివలాల్, అజారొద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్ లాంటి క్రీడాకారులు తెలంగాణ కీర్తిని భారతదేశానికి చాటారన్నారు. ఇప్పుడు సిరాజ్, తిలక్ వర్మ లాంటి వారు దేశానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారని వారి స్ఫూర్తితో క్రీడాకారులు రాణించాలని సూచించారు. హైదరాబాద్లో క్రికెట్ స్టేడియం మాదిరిగానే కరీంనగర్లో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామనీ, ఇందుకోసం హుస్నాబాద్ లో 20ఎకరాల స్థలం కేటాయించి, అక్కడ అద్భుతమైన స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అంతకుముందు మంత్రి వివేక్ మాట్లాడుతూ.. వెంకట స్వామిగారి పేరు మీద జరుగుతున్న ఈ మెమోరియల్ టీ-20 లీగ్ అద్భుతంగా జరిగి, నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకు ఉపయోగపడుతుం దన్నారు. "కేడీసీఏ చైర్మన్ ఆగం రావు నిజంగానే చాలా ప్యాషనెట్ క్రికెటర్. క్రికెట్ ఎక్కడ ఉంటే ఆగమరావు అక్కడ ఉంటారు. డిస్ట్రిక్ట్ లో అన్నిచోట్ల కూడా క్రికెట్ని ప్రోత్సహించాలని హెచ్సీఏలో ఎప్పుడూ గొడవ పడేవాడు. నిధులు ఎక్కువ ఇవ్వాలనీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ ప్రోత్సహించాలని అపెక్స్ కౌన్సిల్లో, ఇంకా వేరే ఫోరమ్స్ లో ఎప్పుడు మాట్లాడేవారు" అని అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్గా తాను ఉన్నప్పుడు మేమందరం కలసి ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ పెట్టాలనే ఆలోచన చేశామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాకా మెమోరియల్ టోర్నీ నిర్వహించినప్పుడు ఇది రాష్ట్రవ్యాప్తంగా చేస్తే బాగుంటుందనే ఆలోచనతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తో కలిసి, విశాఖ ఇండస్ట్రీస్ ద్వారా ఈ టోర్నీని నిర్వహిస్తున్నామన్నారు. కాకా వెంకటస్వామి స్పోర్ట్స్ డెవలప్ చేయాలనీ, రాష్ట్రంలో స్పోర్ట్కి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పేవారనీ, విశాఖ ఇండస్ట్రీస్ తరఫున రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంకు స్పాన్సర్ కూడా చేయించారని గుర్తు చేసుకున్నారు. బీసీసీఐకి ట్యాక్స్ బెనిఫిట్స్ రావాలని చెప్పి మన్మోహన్ సింగ్, చిదంబరం గారితో కొట్లాడి ట్యాక్స్ బెనిఫిట్స్ తీసుకొచ్చిన ఘనత కాకా వెంకటస్వామి గారిదేనన్నారు. ఈరోజు బీసీసీ ఫైనాన్స్ అంత స్ట్రాంగ్ గా ఉందంటే ఆ రోజుల్లో కాకా వెంకటస్వామి చిన్న కాంట్రిబ్యూషన్ అందులో ఉందన్నారు. ఫైనల్ మ్యాచ్ ప్రారంభించిన మంత్రులు.. కరీంనగర్- రాజన్న సిరిసిల్ల జిల్లా జట్ల నడుమ ఫైనల్ మ్యాచ్ జరగ్గా, మంత్రులు టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించారు. టాస్ గెలిచిన కరీంనగర్ జట్టు మొదట బాటింగ్ చేయడానికి నిర్ణయించుకుని నిర్ణీత 20 ఓవర్లలో 170 పరుగులకు 5వికెట్లు కోల్పోయింది. రిత్విక్ సూర్య 91 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన రాజన్న సిరిసిల్ల జట్టు 125 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. ఇర్షాద్ పాషా 3వికెట్లు హర్షద్, సార్థక్ తలో రెండేసి వికెట్లు తీశారు. అత్యధిక పరుగులు చేసిన కరీంనగర్ బ్యాటర్ సూర్యకు హెచ్సీఏ ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్, అడ్హక్ కమిటీ చైర్మన్ ప్రకాష్ చంద్ జైన్, సీనియర్ మెంబర్ ధన్ రాజ్ జైన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆగంరావు, జనరల్ సెక్రెటరీ ఎన్ మురళీధర్ రావు, వైస్ ప్రెసిడెంట్స్ మహేందర్ గౌడ్, మనోహర్ రావు, ట్రెజరర్ శ్రావణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అజిత్, హరికృష్ణ, సాగర్ తదితరులు ఉన్నారు.

# పచ్చునూర్ గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం

సర్పంచ్ కిషన్ కాంగ్రెస్లో చేరిక
-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



పచ్చునూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం మానకొండూరు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలం పచ్చునూర్ గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్ బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. పచ్చునూర్ గ్రామంలో ఉప సర్పంచ్ మూడగాని అనిల్ గౌడ్, వార్డు సభ్యులు పిట్టల సువర్ణ, పిట్టల మల్లేష్, దాసారం అనిత, పూసాల సతీష్, తాళ్ల వెంకటేష్,నేలవేణి సుశీల కొమ్మల నరేష్ ,తో పాటు యువకులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో చేరగా, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పచ్చునూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. గ్రామ అవసరాల మేరకు చేపట్టే అభివృద్ధి పనులకు అధిక నిధులు కేటాయిస్తానన్నారు. గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ నూతన పాలకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, ముఖ్యంగా విద్యుత్,పారిశుద్ధం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చడం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి,రొంటాల లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా భీమేశ్వర, బద్ది పోచమ్మ

## ఆలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కావడంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం అనుబంధ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం వేములవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆలయ ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి, ఆలయ అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, హల్వా పందిర్లు, క్యూలైన్లలో సక్రమమైన ఏర్పాట్లు చేయడంతో పాటు శానిటేషన్ పనులు శుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులు ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

## స్వర్ణకార సంఘ కళ్యాణ మండపానికి పూర్తి సహకారం

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హామీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పరిధిలో స్వర్ణకార సంఘం నిర్మించనున్న కళ్యాణ మండపానికి పూర్తి సహకారం అందిస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. శుక్రవారం గోదావరిఖనిలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.స్వర్ణకార కుటుంబాలకు వివాహాలు, శుభకార్యాలకు సొంత కళ్యాణ మండపం ఉండటం అవసరమని పేర్కొన్న ఎమ్మెల్యే, అందుకోసం ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. బెంగాలీ వర్కర్ల కారణంగా స్థానిక స్వర్ణకారులకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు.అలాగే పుస్తెలు, మట్టల తయారీ, విక్రయం స్వర్ణకారులకు మాత్రమే పరిమితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం తరపున అవసరమైన జీవో జారీ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. స్వర్ణకారుల సంప్రదాయ వృత్తిని కాపాడటం ప్రభుత్వ బాధ్యతగా భావించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్, పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే నాయకులు శ్రీరామోజు సత్యనారాయణ, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుగ్గిల రవీంద్రచారి, కట్ట శ్రీధరచారి, శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేష్, విజయగిరి సదానందం, ప్రసాద్, బొజ్జ పురుషోత్తం, కందుకూరి అశోక్, శ్రీరామోజు ఉపేందర్ తదితరులు హాజరయ్యారు.స్వర్ణకార సంఘ అభివృద్ధికి ఎమ్మెల్యే ఇచ్చిన హామీలతో సంఘ సభ్యుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చిన్ననాటి మిత్రులు చకినం ప్రసాద్ తల్లి అనసూయ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . వెంట నాయకులు కొలగాని సత్యం చకినం కిషన్, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు శ్రీనివాస్ జిల్లా గంగాధర్ నాయకులు తదితరులు ఉన్నారు.